www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 8 | వెల రూ.5.00

ప్రజానావ పాఠక మహాశయులకు విజ్ఞప్తి

తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి! వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

: 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar

హైదరాబాద్ | సంపుటి : 02 సంచిక : 199 | ఆదివారం | 29 డిసెంబర్ , 2024




07

# శతక్కొట్టిన నితీశ్‌కుమార్ రెడ్డి

## మెల్‌బోర్న్ టెస్ట్‌లో రికార్డు శతకం

తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటనలో అదరగొట్టాడు. పేస్ ఆల్‌రౌండర్‌గా జట్టులోకి వచ్చిన అతడు మెల్‌బోర్న్ టెస్టులో జట్టును ఫాల్ ఆన్ గండం నుంచి బయటపడేశాడు. ఈక్రమంలో టెస్టు కెరీర్‌లో 171 బంతుల్లో తొలి శతకం సాధించాడు. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నితీశ్ తొలి బంతి నుంచి నిలకడైన ఆటతీరును ప్రదర్శించాడు.

# తుది వీడ్కోలు

## జన సంద్రంగా మన్మోహన్‌సింగ్ అంతిమయాత్ర



- నిగమ్‌బోధ్ ఘాట్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్
- ప్రధాని మోడీ, మంత్రులు, స్పీకర్ తదితరులు
- కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఘాట్ వరకు అంతిమయాత్ర

**న్యూఢిల్లీ:** ఇక సెలవ్ అంటూ ఆర్థికవేత్త మన్మోహన్ నింగికేగారు. దివంగత మాజీ ప్రధానికి వీడ్కోలు పలికారు. దివికేగిన దివంగత నేతకు ప్రముఖులు కడసారి శ్రద్ధాంజలి ఘటించారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు ముగిశాయి. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్

మిగతా 2 లో



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో నిర్లక్ష్యం

- ప్రత్యేక స్థలం కేటాయించకపోవడం దారుణం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శలు

02

# త్వరలో హైడ్రా ఠాణాలు

- హైదరాబాద్‌లో ఈవో రేడియో స్టేషన్‌ప్రారంభిస్తాం
- కొత్తగా 1025 చెరువుల హద్దులు ఏర్పాటు చేశాం
- అక్రమ నిర్మాణాలు కూల్చడమే హైడ్రా పని కాదు..
- 12 చెరువులను పునరుద్ధరిస్తున్నాం..
- హైడ్రాపై కొంత మంది అసత్య ప్రచారం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**ప్రజానావ, హైదరాబాద్: కొత్త** సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయని స్పష్టంచేశారు. చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ.. అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు. ఎల్టిఎఫ్

మిగతా 2 లో





## క్షేమం కోరే వారైతే అలా చేయొద్దు

02

- దల్లేవాల్‌కు వైద్యం అందకుండా అడ్డంకులు
- రైతు సంఘాలపై సుప్రీం కోర్టు ఆగ్రహం

# సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం

- సంక్రాంతి నుంచి రైతు భరోసా
- రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తింపు
- రైతు భరోసాపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

02



## ఈ కార్ రేసులో ప్రభుత్వ ధనం దుర్వినియోగం

కేటీఆర్‌కు ఈడీ నోటీసులపై రఘునందన్

03



## కేటీఆర్‌కు ఈడీ నోటీసులు

ప్రజానావ, సోమాజిగూడ: ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్‌కు ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 7న విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్‌ఎన్ రెడ్డికి కూడా నోటీసులు ఇచ్చింది. జనవరి 2, 3న విచారణకు రావాలని అరవింద్, బీఎల్‌ఎన్ రెడ్డికి ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా పీఎంఎల్‌ఏ కింద ఈడీ విచారణ చేస్తోంది.





## 31న దావత్‌లు బంద్ చేసుకోండి

- ఆ డబ్బులతో హాస్టళ్లను దత్తత తీసుకోండి
- యువతకు హరీష్ రావు పిలుపు
- మెజ్ ఛార్జీలు ఆపారంటూ సర్కార్‌పై విమర్శలు

03



## బీసీలతో కవితకు ఏం సంబంధం?

- రిజర్వేషన్లపై తెగ హడావిడి చేస్తున్నారు..
- లిక్కర్ కేసు దృష్టి మళ్లించే యత్నం
- సమస్యల పరిష్కారంపై పోరాడే శక్తి బీసీలకు ఉంది
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపాటు

03



## బొకేల బదులు.. పుస్తకాలు ఇవ్వండి

బుక్ ఫెయిర్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



03

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# మన్మోహన్‌కు తుది వీడ్కోలు



మొదటి పేజీ తరువాయి

జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.



## మన్మోహన్ అంత్యక్రియల్లో నిర్లక్ష్యం

**న్యూఢిల్లీ:** మన్మోహన్ అంత్యక్రియలను శనివారం ఢిల్లీ నిగమ్‌బోధ్ ఘాట్ వద్ద నిర్వహించడం వివాదానికి దారి తీసింది. మాజీ ప్రధానిని, సిక్కు సమాజాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం 'పూర్తిగా అవమానించింది' అని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇతర నేతలకు ప్రత్యేక అంత్యక్రియల ప్రదేశాలు కేటాయించిన సందర్భాలను రాహుల్ ఉటంకించారు. అయితే కాంగ్రెస్ రాజకీయాలకు పాల్పడుతోందని బిజెపి ఆరోపించింది. మన్మోహన్ సింగ్‌ను 'ఎన్నడూ గౌరవించని' కాంగ్రెస్ 'ఆయన మరణం తరువాత రాజకీయాలకు పాల్పడడం శోచనీయం' అని బిజెపి సీనియర్ నేత సుధాంశు త్రివేది అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు సహా గాంధీయేతర నేతలకు కాంగ్రెస్ ఎన్నడూ సముచిత గౌరవం ఇవ్వలేదని త్రివేది ఆరోపించారు. సింగ్ స్మారకచిహ్నానికి ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, సింగ్ కుటుంబానికి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే వర్తమానం పంపినట్లు హోమ్ మంత్రిత్వశాఖ శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఒక ప్రకటన జారీ చేయడం ద్వారా కాంగ్రెస్ ఆరోపణను ఖండించిన తరువాత,సింగ్ అంత్యక్రియలు జరిగిన కొన్ని గంటల తరువాత రాహుల్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఖర్గే శుక్రవారం ఉదయం సింగ్ కుటుంబాన్ని సంప్రదించిన పిమ్మట స్మారకచిహ్నం ఏర్పాటయ్యే చోట అంత్యక్రియలు నిర్వహించవలసిందని ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. అయితే, ఆ డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకరించలేదు. దీనితో 'దేశ తొలి సిక్కు ప్రధాని'ని అధికార బిజెపి అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. సింగ్‌ను 'భారత మాత్ర గొప్ప పుత్రుడు, సిక్కు సమాజం నుంచి తొలి ప్రధాని' అని రాహుల్ అభివర్ణిస్తూ, శనివారం నిగమ్‌బోధ్ ఘాట్‌లో అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం ఆయనను పూర్తిగా అవమానించింది' అని ఆరోపించారు. 'ఇప్పటి వరకు మాజీ ప్రధానులు అందరినీ గౌరవిస్తూ, ప్రతి ఒక్కరూ ఏమాత్రం అసౌకర్యం లేకుండా అంతిమ దర్శనం చేసుకుని, శ్రద్ధాంజలి ఘటించేందుకు వీలుగా అధీకృత శ్మశాన వాటికల్లో వారి అంత్యక్రియలు నిర్వహించడమైంది' అని ఆయన తెలిపారు. సింగ్ అత్యధిక గౌరవానికి, స్మారక చిహ్నానికి అర్హుడని రాహుల్ పేర్కొన్నారు.

# త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్లు

మొదటి పేజీ తరువాయి



నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. హైడ్రాకు త్వరలో ఒక ఎఫ్ఎం ఛానల్‌కు ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జూలై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం' అని రంగనాథ్ వెల్లడించారు. 2024 జూలై 19వ తేదీన హైడ్రా ఆవిర్భవించిందని అన్నారు. హైడ్రా 5 నెలల పని తీరు, వచ్చే ఏడాది కార్యాచరణను ప్రకటిస్తున్నామని రంగనాథ్ తెలిపారు. శనివారం హైడ్రా కార్యాలయంలో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. 2050 కిలోమీటర్ల పరిధి.. తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని అన్నారు. ఈ౹ఒ, బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 1025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని రంగనాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సమాచారం చేరవేయడం కోసం ఓ ఈఓ రేడియో ప్రారంభిస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకు ముందు తర్వాత అక్రమ కట్టడాలను శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని అన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. 12 చెరువులను పునరుద్ధరణ చేస్తున్నామని చెప్పారు. డీఆర్ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. క్షఖీఖీ వరకు డీఆర్ఎఫ్ పని చేస్తుందన్నారు. కొంత మంది హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారు.. దానిని ఖండిస్తున్నామని రంగనాథ్ అన్నారు. 'హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. హెచ్ఎండిఎ వరకు హైడ్రా పరిధి ఉంది. జీహెచ్ఎంసీ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను కేటాయించింది. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం. 12 చెరువులు, 8 పార్కులను అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కాపాడింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై ప్రజల్లో అవగాహన పెరిగింది. 1095 చెరువుల్లో వచ్చే ఏడాది ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. సాంకేతిక పరిజ్ఞానం, డాటాతో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. ఎఫ్‌టీఎల్‌ను పారదర్శకంగా చేయడం మా బాధ్యత. శాటిలైట్ ఇమేజ్‌తో అత్యంత రెజల్యూషన్ ఉన్న డేటా తీసుకుంటున్నాం. 2006 నుంచి 2023 వరకు ఏరియల్ డ్రోన్స్‌తో తీసిన ఫొటోలను కూడా ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కోసం తీసుకుంటున్నాం. ఎఫ్‌టీఎల్ మారడానికి గల కారణాలు స్పష్టంగా తెలుస్తుంది. శాస్త్రీయమైన పద్ధతుల్లోనే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుంది. నాలాలపై కిర్లోస్కర్ కంపెనీ చేసిన స్టడీని తీసుకుంటున్నాం. 5800 ఫిర్యాదులు హైడ్రాకు అందాయి. అనధికారిక నిర్మాణాలకు సంబంధించి 27 పురపాలక సంఘాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి' అని రంగనాథ్ పేర్కొన్నారు. '27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం ఉంది. శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా ఆక్రమణలను గుర్తిస్తున్నాం. భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌పై కూడా దృష్టి పెట్టాం. 2025లో జియో ఫెన్సింగ్ సర్వే చేస్తాం. 12 చెరువుల పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే 72 డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయి. నాగోల్‌లో ఉన్న డీఆర్ఎఫ్ కేంద్రాన్ని బలోపేతం చేస్తాం. త్వరలోనే నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్ రాబోతుంది. వెదర్ డాటాను విశ్లేషించేందుకు హైడ్రాలో ఒక టీంను ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.

# మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ భేటీ

### 30న ప్రత్యేక సమావేశం ఏర్పాటు

**ప్రజానావ, హైదరాబాద్:** దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఈ నెల 30వ తేదీన జరగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కానుంది. సంతాప దినాల్లో భాగంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శాసన సభ నివాళులర్పించనుంది. ఃారత మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్(92) గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలించారు. దాదాపు గంటన్నర పాటు ఆయనకు చికిత్స అందించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, 9.51 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారని ఎయిమ్స్ ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజుల సంతాప దినాలను కూడా ప్రకటించింది.



## పీజేఆర్‌కు ముఖ్యమంత్రి నివాళి

ప్రజానావ, ఖైరతాబాద్: పేద ప్రజలకు అన్ని వేళలా అండగా నిలిచిన వ్యక్తి మాజీ మంత్రి పి.జనార్దన్ రెడ్డి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పీజేఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. 1994 నుంచి 1999 వరకు సీఎల్పీ నేతగా ఆయన పని చేసిన ఆయన నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడారని, తెలంగాణ వాదానికి బలమైన గొంతుకగా నిలిచారని సీఎం తెలిపారు. కాగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం రోజే పిజెఆర్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.

# క్షేమం కోరే వారైతే అలా చేయొద్దు



**న్యూఢిల్లీ** రైతు సంఘాల నేతలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా.. ఆయనకు వైద్య సహాయం అందకుండా అడ్డుకుంటున్న రైతు సంఘాల తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. నిజంగా ఆయన క్షేమం కోరుకునేవారైతే అలా అడ్డుకోరనే విషయాన్ని వారికి తెలియ జేయాలని జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్ చీఫ్ సెక్రటరీకి సూచించారు. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలుచేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వ్యతిరేకంగా దాఖలైన వ్యాజ్యంపై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిరవధిక దీక్షను కొనసాగిస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహాయం అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చామని.. అయితే వాటిని అమలుచేయడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలపై కోర్టు సంతృప్తి చెందలేదని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఈ విషయంలో పంజాబ్ రాష్ట్రానికి ఏదైనా సహాయం అవసరమైతే, కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 31న చేపట్టనున్నట్లు వెల్లడించింది. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26 నుంచి జగ్జీత్ సింగ్ దల్లేవాల్ పంజాబ్–హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక నిరసన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.

# మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో వివాదం

- సంప్రదాయాలు పాటించలేదని కాంగ్రెస్ విమర్శలు
- గతంలో మీరేం చేశారో తెలుసంటూ బిజెపి ప్రతి విమర్శలు
- తాజాగా పివికి జరిగిన అవమానంపై చర్చ

**న్యూఢిల్లీ:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలు ఢిల్లీలోని నిగమ్ బోధ్‌లో జరిగాయి. ఆయన స్మారకం కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించాలని, కాంగ్రెస్ పార్టీ కేంద్రప్రభుత్వానికి లేఖ సైతం రాసింది. దీనిపై కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. కేంద్రం మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల విషయంలో సంప్రదాయాలను పాటించడం లేదని కాంగ్రెస్ పేర్కొంది. ఇదే సమయంలో గతంలో కాంగ్రెస్ ఎలాంటి సంప్రదాయాలు పాటించిందో తెలుసుకోవాలని బీజేపీ నేతలు కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో అంత్యక్రియలు జరగని మాజీ ప్రధానుల అంశం తెరపైకి వచ్చింది. దేశ రాజకీయాల్లో ఓ ప్రధాని అంత్యక్రియల విషయం వార్తల్లో నిలవడం ఇదే తొలిసారి కాదు. గతంలో ముగ్గురు ప్రధానుల అంత్యక్రియలు దేశం బయటే జరిగాయి. ఢిల్లీలో అంత్యక్రియలు జరగని ముగ్గురు ప్రధానుల్లో తెలుగువాడు పివి నరసింహారావు కూడా ఉన్నారు. ఆయనపట్ల అప్పట్లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా దారుణంగా వ్యవహరించింది. భారతదేశానికి 1991 నుండి 1996 వరకు భారత ప్రధానిగా పనిచేసిన పీవీ నరసింహారావు 2004 డిసెంబర్ 23న తుదిశ్వాస విడిచారు. ఆ సమయంలో ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ ఉన్నారు. పీవీ నరసింహారావు అంత్యక్రియలు ఢిల్లీలోనే నిర్వహించాలని ఆయన కుటుంబ సభ్యులు తొలుత భావించారు. కానీ, కాంగ్రెస్‌లోని కొందరు సీనియర్ నేతలు పీవీ అంతిమ సంస్కారాలు హస్తినలో కాకుండా హైదరాబాద్‌లో నిర్వహించేలా అధిష్ఠానంపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ అంశంపై ఢిల్లీలో ఎన్నో చర్చలు జరిగాయి. అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ సైతం పీవీ అంత్యక్రియలు ఢిల్లీలో నిర్వహించేందుకు సానుకూలంగా ఉన్నప్పటికీ పార్టీలో సీనియర్ల నుంచి వచ్చిన ఒత్తిడితో ఏమి చేయలేకపోయారని అప్పట్లో మన్మోహన్ సింగ్ మీడియా సలహాదారుగా ఉన్న సంజయ్ బారు గతంలో చెప్పిన విషయం తెలిసిందే. చివరకు పీవీ అంత్యక్రియలు హైదరాబాద్‌లో నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో ఢిల్లీలో పీవీ నరసింహారావు స్మారకం నిర్మించాలనే చర్చ జరిగినప్పటికీ నిర్మాణం కాలేదు. తెలంగాణాకు చెందిన పీవీ నరసింహారావు దేశ ప్రధానిగా సేవలు అందించినప్పటికీ ఆయన అంత్యక్రియలు ఢిల్లీలో జరగలేదు. 1989 నుంచి 1990 వరకు భారత ప్రధానిగా పనిచేసిన వీపీ సింగ్ 2008లో ఢిల్లీలో మరణించారు. ఢిల్లీలో ఆయన అంత్యక్రియలు నిర్వహిస్తారనే చర్చ జరిగింది. చివరికి ఆయనను అలహాబాద్‌కు తీసుకెళ్లారు. ఆ సమయంలో కుటుంబ సభ్యుల కోరిక మేరకు అంత్యక్రియలు ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున నిర్వహించారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించగా.. ప్రభుత్వ ప్రతినిధిగా అప్పటి కేంద్రమంత్రి సుభోద్కాంత్ సహాయ్ సింగ్ వీపీ సింగ్ అంత్యక్రియలు హాజరయ్యారు. ఆ తర్వాత స్మారక చిహ్నం ఢిల్లీలో నిర్మించాలనే ప్రయత్నం చేసినా నిర్మాణం జరగలేదు. 1977 నుండి 1979 వరకు ప్రధానమంత్రిగా పనిచేసిన మొరార్జీ దేశాయ్ 1995లో ముంబైలోని జస్లోక్ ఆసుపత్రిలో కన్నుమూశారు. మొరార్జీ కుటుంబ సభ్యుల కోరిక మేరకు సబర్మతి ఒడ్డున ఆయన అంత్యక్రియలు జరిగాయి. మొరార్జీ అంత్యక్రియలకు అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు హాజరయ్యారు. అంత్యక్రియల అనంతరం మొరార్జీ చితాభస్మాన్ని ఢిల్లీకి తరలించారు. మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, చంద్రశేఖర్, చౌదరి చరణ్ సింగ్, రాజీవ్ గాంధీ, ఐకే గుజ్రాల్, అటల్ బిహారీ వాజ్‌పేయి అంత్యక్రియలు ఢిల్లీలోనే జరిగాయి. వీరిలో నెహ్రూ, శాస్త్రి, ఇందిరాగాంధీ, చౌదరి చరణ్, చంద్రశేఖర్, రాజీవ్ గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారకాలకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించారు. ఈ ప్రధానులతో పాటు సంజయ్ గాంధీ అంత్యక్రియలు రాజ్‌ఘాట్‌లో నిర్వహించారు.

# ఎస్పీఎఫ్ ఆధీనంలోకి సాగర్ డ్యామ్

**ప్రజానావ, నాగార్జునసాగర్ :** నాగార్జున సాగర్ ప్రధాన డ్యాంపై సీఆర్పీఎఫ్ భద్రత తొలగించారు. నాగార్జున సాగర్ డ్యాం తిరిగి ఎస్పీఎఫ్ ఆధీనంలోకి వచ్చింది. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయంలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్వహణ విషయంలో ఇరు రాష్ట్రాల మధ్య వివాదం రాజుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం నాగార్జున సాగర్ డ్యాం భద్రత కేఆర్ ఎంబీ అధీనంలో ఉండటంతో సీఆర్ పీఎఫ్ బలగాలతో భద్రత నిఘాలో ఉంది.. ఇరు రాష్ట్రాల మధ్య అవగాహన రావడంతో సీఆర్పీఎఫ్ నుంచి భద్రతపరమైన చర్యలను ఎస్పీఎఫ్ అప్పజెప్పారు. బోర్డుకు ఇండెంట్ ఇస్తున్నా తెలంగాణను పదేపదే అడగాల్సి వస్తోందని..13వ గేటు నుంచి తమ వైపు ఉన్న గేట్లను తామే ఆపరేట్ చేసుకుంటామని కృష్ణా బోర్డుకు లేఖ రాసింది. తెలంగాణ ప్రభుత్వం స్పందిస్తూ.. ప్రస్తుతం 13వ క్రెస్ట్ నుంచి ఏపీ పరిధిలో మిగతా భాగమంతా తెలంగాణ పరిధిలో ఉన్నది. తమ పరిధిలో ఉన్న ప్రాజెక్టును ఏపీ బలవంతంగా ఆక్రమించిందని తెలంగాణ కేంద్రానికి ఫిర్యాదు చేయడం వంటి పరిణామాలతో ఎన్నికల సమయంలో తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. ఈ క్రమంలో సమయంలో కేంద్ర బలగాలు రంగ ప్రవేశంతో కాస్త ఉద్రికత్త తగ్గింది. ఆ విషయంలో కేంద్ర హోం శాఖ, జలవనరుల శాఖలు రెండు రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి, కృష్ణా బోర్డుకు చెందిన ఇద్దరు అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన కూడా చేశారు. ఐతే ఏపీ పునర్వ్యవస్థీకణ చట్టం ప్రకారం సాగర్ నిర్వహణ తెలంగాణే చూస్తుందని, కాబట్టి వెంటనే ప్రాజెక్టును అప్పగించాలని తెలంగాణ కేంద్రానికి వరుస లేఖలు రాసింది. కేంద్ర హోంశాఖ సూచించిన విధంగా 2023 నవంబర్ 28కి ముందు ఉన్న పరిస్థితిని కొనసాగేలా చూడాలని కోరింది.

# సాగు చేసే భూమికే పెట్టుబడి

**ప్రజానావ, హైదరాబాద్:** సంక్రాంతి నుంచి రైతు భరోసా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సమీక్ష నిర్వహించారు. రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తించటంపై చర్చించారు. సాగు విస్తీర్ణం అంచనా వేయగల కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. 'సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం ఇవ్వడం మా ఉద్దేశం. వ్యవసాయశాఖ అధికారుల వద్ద రైతుల పేర్లు నమోదు జరుగుతోంది. పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటా వినియోగిస్తాం. గ్రామాలు, సర్వే నెంబర్ల వారీగా సాగు వివరాలు సేకరిస్తాం' అని మంత్రి తెలిపారు. రైతు భరోసా కు సంబంధించి పెట్టుబడి సహాయం సాగులో ఉన్న భూమికి మాత్రమే అందించడం తమ ముఖ్యఉద్దేశ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా పథకాన్ని ఈ సంక్రాంతి నుంచి ఆరంభించే క్రమంలో భాగంగా శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రీమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని అంచనా వేయగల వివిధ కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సాగు చేసిన భూములను వ్యవసాయ విస్తీర్ణాధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రైతు వారి నమోదు చేయడం జరుగుతుందని, దానితో పాటు పథకం అమలులో ఖచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటాలో గ్రామాల వారీ సర్వే నెంబర్ల వారీగా సాగులో ఉన్న భూముల విస్తీర్ణం, సాగును అనువు గాని విస్తీర్ణంతో పాటు ప్రస్తుతం ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైందీ వంటి వివరాలను రైతుభరోసా పథకం అమలుతో పాటు, భవిష్యత్తులో చేపట్టనున్న పంటల భీమా అమలుకు, అలాగే పంటల ఆరోగ్య స్థితి, పంటల ఎదుగుదల, చీడపీడలను ఆరంభములోనే గుర్తించడం, వరదలు, తుఫానుల వల్ల జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడంలో నూతన సాంకేతికను అందిపుచ్చుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఈ సందర్భముగా ఈ సమావేశానికి హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధుల వారు ఆ దిశగా ఇంతకు ముందు చేపట్టిన ప్రాజెక్ట్ వివరాలతో పాటు, శాంపిల్ గా వారు చేసిన రెండు మండలాల వివరాలను పంటల వారీగా గ్రామాల వారీగా ఈ రోజు వరకు సాగైన వివరాలను, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి సమక్షంలో ప్రదర్శించారు. సాగుకు అనువు గాని ప్రాంతాలను డిజిటల్ మ్యాప్స్ ద్వారా చూపించారు. పంటలలో తలెత్తే చీడపీడలను ఆరంభంలో గుర్తించేలా ఆయా కంపెనీలు ఏఐ పరిజ్ఞానంలో తయారు చేసిన మోడల్స్ ను వివరించారు. అనంతరం మంత్రి వారిని పూర్తి వివరాలలో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ వీటన్నిటిని పరిశీలించి మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం మేరకు క్యాబినెట్ ఆమోదానికి పంపించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు పాటు వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 31న దావత్‌లు బంద్ చేసుకోండి

- ఆ డబ్బులతో హాస్టళ్లను దత్తత తీసుకోండి
- యువతకు హరీశ్ రావు పిలుపు
- మెజ్ ఛార్జీలు ఆపారంటూ సర్కార్‌పై విమర్శలు



**ప్రజానావ, హైదరాబాద్:** యువత ముందుకు వచ్చి హాస్టళ్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవ చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పిల్లలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టే.. మానవ సేవయే మాధవ సేవ అని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నాసరపుర కేంద్రంలోని అర్బన్ రెసిడెన్సియల్ బ్రిడ్జి స్కూల్‌లోని విద్యార్థులకు స్వెట్లర్లు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 31 దావత్‌లను బంద్ చేసి.. ఆ డబ్బుతో హాస్టళ్లను దత్తత తీసుకోవాలని రాష్ట్రంలోని యూత్, యువజన సంఘాలకు పిలుపునిచ్చారు. చలికాలంలో హాస్టల్‌లో వేడి నీళ్లు రాక, ప్రభుత్వం దుప్పట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. గత 4 నెలల నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ ఛానల్ పెట్టి రాష్ట్రంలో ఒక్క రూపాయి బిల్లు పెండింగ్ లేదని శాసనసభ సాక్షి గా చెప్పారని ప్రస్తావించారు. ఇదేనా గ్రీన్ ఛాలెంజ్ అని ప్రశ్నించారు. జీతం అగొచ్చు కానీ మెస్ బిల్లులు మాత్రం ఆగవు అన్న సీఎం మాట ఏమైందని నిలదీశారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన మీద పట్టు కోల్పోయారని.. ఈ ప్రభుత్వం ఫెయిల్ అనిపిస్తుందని చెప్పారు. అసెంబ్లీలో చెప్పిన మాటలు అమలు కాకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. మహాలక్ష్మి, తులం బంగారం ఎటు పోయాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు అధికారులు వినడం లేదా లేక ముఖ్యమంత్రి ఉత్త మాటలు చెప్పానని అధికారులకు చెబుతున్నారా అని సందేహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అంటే అధికారులకు భయం లేదా విలువ లేదా.. గౌరవం లేదా అని నిలదీశారు. తక్షణమే అన్నిచోట్ల మెస్ చార్జీలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అన్ని శాఖలు మీ దగ్గర పెట్టుకొని ఎందుకు రివ్యూ చేయడం లేదని నిలదీశారు. ఢిల్లీ పైసలు ఇచ్చినా గల్లీ విడుదల చేయడం లేదని విమర్శించారు. రూ.1300కి పెంచిన మెస్ ఛార్జిలు ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్‌లో రూ.1,050 మెస్ ఛార్జిలు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. 1 నుంచి 7 తరగతి వరకు 1300, ఎనిమిదో తరగతికి రూ.1500 మెస్ ఛార్జిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాస్మోటిక్ ఛార్జిలు ఇంకా 100 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని.. వాటిని150 రూపాయలకు పెంచి ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులకు దూరంగా రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉన్న విద్యార్థులపై ప్రభుత్వం మరింత బాధ్యతగా ఉండాలని హరీశ్‌రావు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ విషయంలో కూడా మాట నిలుపుకోలేదని హరీశ్‌రావు విమర్శించారు. ఏ విషయంలోనూ చెప్పిన మాటకు క్షేత్రస్థాయిలో పొంతన లేదని అన్నారు. అసెంబ్లీ లో చెప్పినట్లుగా తక్షణమే మెస్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## బొకేల బదలు.. పుస్తకాలు ఇవ్వండి

**ప్రజానావ, హైదరాబాద్:** శుభకార్యాలకు వెళ్లినప్పుడు బొకేలకు బదులుగా పుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సందర్శించి మాట్లాడారు. 'పుస్తకాల్లో అనంతమైన జ్ఞానం ఉంది. నిరక్షరాస్యుల కోసం ఆడియో బుక్స్ కూడా అందుబాటులోకి వచ్చాయి. పుస్తకాలను నమిలి మింగేయాలనేంత క్షుణ్ణంగా చదవాలి. హైదరాబాద్ బుక్ ఫెయిర్ సంప్రదాయబద్ధంగా పుస్తకాల్ని ప్రమోట్ చేస్తోంది. మానవ నాగరికత వర్ధిల్లినంతకాలం పుస్తకాలు ఉంటాయి. ఈ-బుక్స్ కంటే పుస్తకాల్లోనే మజా ఉంటుంది. రచయితతో డైరెక్ట్‌గా మాట్లాడుతున్నట్టు ఉంటుంది. విశ్వం గురించి తెలియాలంటే పుస్తకాలు చదవాల్సిందే. ఈ-పుస్తకాలు చదివితే ఆ ఫీల్ ఉండదని పలువురు చెబుతున్న మాట. పెద్దలు అందరూ యువతను పుస్తకాల వైపు ప్రోత్సహించాలి' అని గవర్నర్ సూచించారు.

## ఏసీబీ వలలో సర్వేయర్


**ప్రజానావ, భద్రాద్రికొత్తగూడెం:** ఏసీబీ అధికారులు ఎన్ని దాడులు చేసినా.. ఎంత మంది పట్టుబడుతున్నా.. లంచావతారులు మాత్రం తగ్గడం లేదు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ.50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు ఓ సర్వేయర్. దమ్మపేట మండలం గాంధీనగరంలో ఓ వ్యక్తి నుండి మండల సర్వేయర్ మెరుగు వెంకటరత్నం 50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఖమ్మంలో నివాసముండే మద్దినేని వెంకట్ కు దమ్మపేట మండలంలో పొలాలు ఉన్నాయి. తన చెల్లెలుకు సంబంధించిన పొలం పాస్ బుక్ కోసం దరఖాస్తు చేసుకోగా, సర్వే పూర్తి చేసిన సర్వేయర్ వెంకటరత్నం రిపోర్ట్ తన దగ్గరే ఉంచుకొని లక్షా యాభై వేలు డిమాండ్ చేశాడు. అంతమొత్తం తమవద్ద లేదని, రూ.50 వేలకు ఒప్పందం చేసుకుని బాధితుడు మద్దినేని వెంకట్ ంఅః ని ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన ంఅః డీఎస్పీ వై. రమేష్ టీం మండలంలోని గాంధీ నగరంలో మాటువేసి సర్వేయర్ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లంచగొండి సర్వేయర్ ను అరెస్టు చేసి వరంగల్ కోర్టుకు తరలించారు. తన రికార్డులన్నీ స్పష్టంగా ఉన్నప్పటికీ నెంబర్లు తేడాలు ఉన్నాయంటూ.. తన మ్యాపులో లేదంటూ నెల రోజులుగా తిప్పుతూ డబ్బులు డిమాండ్ చేశారని బాధితులు పేర్కొన్నారు. రెవెన్యూ పై కనీసం నాలెడ్జి లేని వ్యక్తి ఆరేళ్లుగా సర్వేయర్ గా ఇక్కడ పనిచేస్తున్నాడని, ఎవరు ఏ పని కోసం వచ్చినా సకాలంలో పనులు చేయకుండా విసిగించేవాడని ఫిర్యాదుదారుడు తెలిపాడు. డబ్బులు డిమాండ్ చేస్తూ రైతుల కష్టాన్ని కొల్లగొడుతుండటంతో విసిగిపోయి ఏసీబీ నాశ్రయించానని వెంకట్ తెలిపాడు.

### ఈ కార్ రేసులో ప్రభుత్వ ధనం

## దుర్వినియోగం

### ఎంపి రఘునందన్ రావు

**ప్రజానావ, హైదరాబాద్:** ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు.. కేటీఆర్ ఎన్నికల కమిషన్ అనుమతి లేకుండా ఫార్ములా ఈ కార్ రేస్ ఎలా నిర్వహించారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు ఒక్క రూపాయి ఖర్చు చేసిన అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.. ఇటు కేంద్ర ప్రభుత్వం, అటు ఆర్బీఐకి చెప్పకుండా మన రాష్ట్ర సొమ్మును దేశ ఫారెన్ కంపెనీల కోసం ఖర్చు పెట్టారని రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి ఈడీ నోటీసులపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. అందుకే కేటీఆర్ పై ఈడీ కేసు నమోదవుతుంది.. విచారణను ఆయన ఎదుర్కోవాల్సి ఉంటుందనితెలిపారు. ఈడీ, మోడీ, బోడి అని నోరు పారేసుకునే టప్పుడు నోరు, ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకుంటే మంచిదని కేటీఆర్ కు రఘునందన్ రావు హెచ్చరించారు. గతంలో ఎమ్మెల్సీ కవిత కూడా ఇలానే మాట్లాడిందని తెలిపారు. తనను అరెస్ట్ చెయ్యి అని ట్విట్టర్‌లో పెట్టిన టిల్లు.. కేసు కాగానే కోర్టుకి వెళ్ళాడని విమర్శించారు. ధైర్యముంటే కేటీఆర్ జైలుకి వెళ్ళాలి.. జైలు లోపల ఎలా ఉంటుందో చూసి రావాలని రఘునందన్ రావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాగా.. ఫార్ములా ఈ-కార్ కేసులో కేటీఆర్ పై ఏసీబీ, ఈడీ కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే.. ఫార్ములా ఈ-కార్ రేసులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందంటూ కేసు నమోదు చేశారు. మనీలాండరింగ్, ఫెమా ఉల్లంఘన కింద ఈడీ, ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా ఈ-కార్ రేసులో ప్రమేయం ఉన్న కేటీఆర్, అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిపై కేసు నమోదు చేసింది.





## బీసీలతో కవితకు ఏం సంబంధం?

- రిజర్వేషన్లపై తెగ హడావిడి చేస్తున్నారు..
- లిక్కర్ కేసు దృష్టి మళ్లించే యత్నం
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపాటు
- ఎమ్మెల్సీ కవితపై మండిపడ్డ ఆది శ్రీనివాస్

**ప్రజానావ, హైదరాబాద్:** బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెగ హడావిడి చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శలు శారు. బీసీల గురించి ఆమె పోరాడాల్సిన అవసరం ఏముందని అడిగారు. సమస్యల పరిష్కారం కోసం పోరాడే శక్తి బీసీలకు ఉందని.. బీసీ నాయకత్వంలో సమస్యలను పరిష్కరించుకుంటామని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీసీలతో అసలు కవితకు ఏం సంబంధమని ప్రశ్నించారు. బీసీలపైన మొసలి కన్నీరు, కపట ప్రేమ కవిత చూపిస్తోందని మండిపడ్డారు. అగ్రకులాల చెప్పు చేతల్లో ఉద్యమాలు చేయాల్సిన కర్మ బీసీలకు లేదన్నారు. లిక్కర్ కేసును జనం దృష్టి మళ్లించడానికి కవిత బీసీ డ్రామాలు ఆడుతున్నారని విమర్శలు గుప్పించారు. లిక్కర్ దందాలో ఆరు నెలలు జైల్లో ఉండొచ్చిన కవిత నాయకత్వం బీసీలకు అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు అన్ని రకాలుగా న్యాయం చేస్తున్నారని.. బీసీ రిజర్వేషన్లు పెంచేది కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే అని ప్రభుత్వ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. 'కల్వకుంట్ల కవిత నాయకత్వంలో బీసీల సమస్యలను పరిష్కరించుకొనే కర్మ మాకు పట్టలేదు' అంటూ వ్యాఖ్యలు చేశారు. కవిత నాయకత్వం బీసీలకు అవసరం లేదన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు బీసీల గురించి ఏనాడైనా కవిత మాట్లాడారా? అని నిలదీశారు. దేశానికి కులగణనలో తెలంగాణ రోల్ మోడల్‌గా మారిందని తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడమే ధ్యేయంగా కులగణన జరిగిందన్నారు. రాహుల్ గాంధీ సూచనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టారని తెలిపారు. గిరిజనులు, మైనార్టీలకు12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్.. అప్పుడు బీసీల గురించి ఎందుకు మాట్లాడలేదని అన్నారు. పదేళ్లలో బీసీలను ఏనాడు పట్టించుకోలేదని.. ఏ కార్యక్రమాన్ని సరిగా అమలు చేయలేదని మండిపడ్డారు. బీసీ కార్పొరేషన్‌తో పాటు ఇతర కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారని విమర్శించారు. బీసీకు రుణాలు ఇవ్వకుండా మొండి చేయి చూపించారన్నారు. ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క పైసా నిధులు ఇవ్వలేదన్నారు. బీసీలపైన బీఆర్ఎస్ పార్టీకి అంత ప్రేమ ఉంటే కులగణనను ఎందుకు ఆహ్వానించలేదని మరో ప్రశ్న వేశారు. కులగణనపైన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఎందుకు పాల్గొనలేదని అన్నారు. సామాజిక, ఉపాధి, విద్యా, రాజకీయంగా బీసీ వాటా కులగణనతో తేలిపోతుందని... దానికి అనుగుణంగా వాటా దక్కుతుందన్నారు. రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తున్నట్లు కవిత ఆరోపణల్లో అర్థం లేదన్నారు. గందరగోళాన్ని సృష్టించడం కోసం ఆమె డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 వ తేదీన బహిరంగ సభ నిర్వహిస్తామని కవిత అంటున్నారని.. సభ నిర్వహించడానికి కవిత ఎవరు అంటూ విరుచుకుపడ్డారు. కవిత నాయకత్వంలో జరిగే సభకు బీసీలు ఎవరూ హాజరుకావొద్దని పిలుపునిచ్చారు.

### మన్మోహన్‌ను భారతరత్నతో

# గౌరవించాలి

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వినతి



**ప్రజానావ, హైదరాబాద్:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను కేంద్ర ప్రభుత్వం భారతరత్నతో గౌరవించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టింది మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఏక మొత్తంలో రైతుల రుణాలు మాఫీ చేసింది ఆయనేనని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఉపాధి కలుగుతుంది అంటే అది.. పారదర్శకతకి సమాచార హక్కు తెచ్చిన ఘనత మన్మోహన్ సింగ్‌కి దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకి మార్గం సుగమం చేసింది ఆయనే.. తెలంగాణతో ఆయనకు ఎంతో అనుబంధం ముడిపడి ఉందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైల్ మొదటి దశ పూర్తి చేసుకున్నాం అంటే మన్మోహన్ సింగ్ క్రెడిట్ అని కొనియాడారు. హైదరాబాద్‌లో ఐటీ ఖ్యాతి పెంచడం.. తెలంగాణ బిల్లులు విద్యుత్ కేటాయింపులో కూడా మన్మోహన్ సింగ్ సూచనలే ఎక్కువ అని జీవన్ రెడ్డి తెలిపారు. ఆయన సేవలు శాశ్వతంగా గుర్తించుకునేలా ఉన్నాయి.. నెహ్రూ నుండి మన్మోహన్ సింగ్ వరకు ఒక్కొక్కరు ఒక్కో రంగంలో దేశాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. మన్మోహన్ సింగ్‌ని గౌరవించడం అంటే.. పీవీని గౌరవించడమేనని తెలిపారు. మన్మోహన్ సింగ్ సేవలు గుర్తించింది పీవీ అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే.. భారత దేశానికి 10 ఏళ్ల పాటు ప్రధానిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు వయసు 92 ఏళ్లు. ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ, హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఇతర నేతలు, బంధువులు ఆయనకు నివాళులర్పించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు. ప్రభుత్వ లాంఛనాలతో సిక్కు సంప్రదాయాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

### తెలంగాణ నేతల

# సిఫార్సులకు నో

### ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న ఈవో

**ప్రజానావ, తిరుమల:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను స్వీకరిస్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. తెలంగాణ లీడర్ల విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించి వారంలో రెండు రోజులు సిఫారసు లేఖలు స్వీకరించేందుకు టీటీడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాజకీయ నాయకుల సిఫారసు లేఖల స్వీకరణపై టీటీడీ ఈవో శ్యామల రావు కుండబద్దలు కొట్టారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరిస్తున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను స్వీకరిస్తున్నట్లు వస్తున్న వార్తలు నిజం కాదని తెలిపారు. మీడియాలో అలా ప్రచారం జరుగుతోందని.. కానీ తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల స్వీకరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఈవో శ్యామల రావు వివరణ ఇచ్చారు. ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో తెలంగాణ లీడర్ల సిఫారసు లేఖలు స్వీకరించకపోవడంపై రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ టీటీడీ తీరును బహిరంగంగానే తప్పుబట్టారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణ లీడర్ల సిఫారసు లేఖలు స్వీకరించేందుకు టీటీడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని.. వారంలో రెండు రోజులు సిఫారసు లేఖలపై దర్శనానికి అవకాశం కల్పించినట్లు మీడియాలో పెద్ద ఎత్తున కథనాలు వెలువడ్డాయి. దీంతో అప్రమత్తమైన టీటీడీ ఈవో శ్యామల రావు.. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల స్వీకరణపై క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ లీడర్ల లేఖలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు.

### న్యూ ఇయర్ వేడుకలపై

# పోలీసుల నజర్

### పబ్బులు, హోటళ్లలో డ్రగ్స్ వినియోగిస్తే సీజ్.. తనిఖీలు నిర్వహించి హెచ్చరిక

**ప్రజానావ, హైదరాబాద్:** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నగర పోలీసులు అప్రమత్తం అయ్యారు. పబ్, బార్‌ల, ఈవెంట్ నిర్వహిస్తున్న నిర్వహకులపై నిఘా పెట్టారు. హైదరాబాద్‌లోని పబ్బులు, బార్లు, రెస్టారెంట్లు, రిసార్ట్‌లపై నిఘా పెంచారు. న్యూయర్ వేడుకలపై రంగంలోకి దిగిన నార్కొటిక్స్ బ్యూరో పోలీసులు.. స్థానిక పోలీసులు, ఎక్సైజ్ అధికారులతో కలిసి తనఖీ చేశారు. వేడుకల్లో ఎటువంటి డ్రగ్స్ కు వినియోగించకుండ చర్యలు తీసుకోవాలని యజమానులకు ఆదేశించారు. డ్రగ్ ఫ్రీ వేడుకలు నిర్వహిస్తామని వారి నుంచి అండర్‌టేకింగ్ తీసుకున్నారు. బంజారాహిల్స్ పరిధిలోని టాస్, హోయిస్ట్, పార్క్ హయత్, లీలా హైదరాబాద్ స్టార్ హోటల్ అండ్ బార్‌లలో తనిఖీలు చేశారు. ఉప్పల్ పరిధిలోని వేవ్ పబ్, రాజేంద్ర నగర్‌లోని సిలెబర్ టెర్రేస్ కిచెన్‌లో తనిఖీలు చేపట్టారు. ఫిల్మ్ నగర్ లోని మూన్ ÷న్ పబ్, జూబ్లీహిల్స్‌లోని పలు పబ్బులు, బార్లలో తనిఖీలు చేశారు. సరూర్ నగర్ పరిధిలోని అర్బన్ బీట్స్, నైన్ ఓ నైన్, 1634ఈస్ట్ బార్, మోకిల పరిధిలోని రిసార్టులు, బార్లలో తనిఖీలు చేశారు. గచ్చిబౌలి, రాయదుర్గం, నార్సింగి పరిధుల్లోని పబ్బులు బార్లలో పోలీసులు తనిఖీ చేసిన వారి నుంచి అండర్ టేకింగ్ తీసుకున్నారు.పబ్బులలో డ్రగ్స్ దొరుకితే సీజ్ చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. సమయం ఇచ్చిన ప్రకారమే పబ్‌లు నిర్వహించాలని తెలిపారు. మందు సప్లై కూడా సమయం పాటించాలని సమయానికి మించి మందులు సప్లై చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. న్యూయర్ వేడుకల్లో అపశృతి చోటుచేసుకోకుండా పబ్ నిర్వాహకులు జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. ఏమాత్రం అలసట నిర్వహించినా చర్యలు తప్పవని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్టంలో డ్రగ్స్ నిర్మూలన లక్ష్యం గా ఎక్సైజ్ డిపా÷-టం÷-మెంట్ పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తున్నామన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ ను కట్టడి చెయ్యడం లో ఎక్సైజ్ శాఖ బాగా కృషి చేసిందన్నారు. గంజాయి, డ్రగ్స్ ఎక్కువగా వినియోగించే ప్రాంతాలను గుర్తించామన్నారు. పబ్స్ పై ప్రత్యేక బృందాలతో స్పెషల్ ఆపరేషన్ నిర్వహించామని, గంజాయి నిర్మూలనలో భాగంగా ఆపరేషన్ ధూల్ పేట్ నిర్వహించామన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

4
ఆదివారం
29 డిసెంబర్ 2024

## ఆలయ అభివృద్ధి కమిటీ సమావేశం



**ప్రజానావ, చింతలమానేపల్లి :** మండలంలోని గూడెం గ్రామపంచాయతీ శివపెల్లి గ్రామంలో స్వయంభు శ్రీ శంభో మహదేవ్ గోటు సమితి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు మన్నెగూడెం శ్రీ బండి ఇస్తారి స్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. గూడెం నుంచి ఆలయం వరకు నూతన రోడ్డు కోసం కలెక్టర్, కాంగ్రెస్ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణక్క ద్వారా ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. గిరిజనుల భూములకు రక్షణ, సాగునీటి సౌకర్యం కోసం విన్నవించినట్టు చెప్పారు. ఈ సమావేశంలో కొమరం కనుకయ్య, చింతల్ మానేపల్లి మండల అధ్యక్షులు భూష శంకర్, బెజ్జూర్ మండల అధ్యక్షులు కొడప శంకర్, బెజ్జూర్ మండల్ షర్మిడి ఆత్రం నందరం, ప్రధాన కార్యదర్శి బెజ్జూర్ మండల్ మడవి గిర్మాజి, శివ పెల్లి పటేల్ పోర్సేటి పొట్టి, కోయపెల్లి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేట్ లో బాల మేళా



**ప్రజానావ, తిర్యాణి:** చిన్నపిల్లల్లో విద్య పట్ల ఆసక్తిని పెంచేందుకు అంగన్ వాడీ కేంద్రాల్లో ఆటపాటలు, కథలతో విద్యాబోధన చేస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీవో సాదియా రుక్సానా తెలిపారు. శనివారం గంభీరావుపేట్ అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బాలమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3నుండి5 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. ప్రతిరోజూ పిల్లలకు అందించే పౌష్టికాహారం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో పాటు పిల్లల్లో ఎదుగుదల అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్,ఉప సర్పంచ్ లు ముత్యం వరలక్ష్మీ ,రాణి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ తిరుపతమ్మ, అంగ న్వాడీ టీచర్లు మల్లీశ్వరి,కమల,ప్రేమల,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాలి రాష్ట్ర, జిల్లా కమిటీ ఎన్నికలు



**ప్రజానావ, కాగజ్ నగర్ టౌన్ :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం మాలి సంఘం రాష్ట్ర, జిల్లా కమిటీని ఎన్నుకోనున్నట్టు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లేండుగురే శ్యాంరావు పేర్కొన్నారు. ఉదయం 12 గంటలకు జరిగే ఎన్నికల్లో మాలి కులస్తులు పాలుపంచుకోవాలని సూచించారు. సంఘం ఐక్యమత్యం కోసం సమయం కేటాయించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## టీబీ నివారణపై అవగాహన



**ప్రజానావ, నేరడిగొండ:** టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమలత ఆదేశాల మేరకు శనివారం మండలంలోని గోవింద్ పూర్ గ్రామంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర సిబ్బంది మండలంలోని గ్రామంలో టీబి నియంత్రణ,వ్యాధి లక్షణాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్ మాట్లాడుతూ ఎవరికైనా మూడు వారాల పాటు దగ్గు ఉండటం, శరీరం బలహీనతగా మారడం, తెమడ రావడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం టీబి వ్యాదికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని సూచించారు.టీబీ లక్షణాలు ఉన్న వ్యక్తులు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఉచిత కంటి వైద్య శిబిరం



**ప్రజానావ, నేరడిగొండ:** జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం కేజీబీవీ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపం ఉన్న వారికి కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్బంగా స్థానిక వైద్యాధికారి ఎండీ సద్దాం విద్యార్థులకు మానవ సమాజానికి కంటి చూపు ఎంత అవసరమో అవగాహన కల్పించారు. ఈ కార్యమంలో మండల ఆప్తాల్మిక్ ఆఫీసర్ భాస్కర్ రావ్, ఫార్మాసిస్టు శ్రీనివాస్, కేజీబీవీ హాస్టల్ ఇన్‌చార్జి సంధ్యారాణి పాల్గొన్నారు.

# డిజిటల్ ల్యాబ్‌ను వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ప్రజానావ, ఆసిఫాబాద్ (కెరమెరి):** గిరిజన విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ ల్యాబ్ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని హట్టి ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ ల్యాబ్ ను సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూ గుప్తా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు ఉపాధ్యాయులు తరగతులలో బోధించే పాఠ్యాంశాలతో పాటు డిజిటల్ ల్యాబ్ ల ద్వారా అర్థం కాని విషయాలను నేర్చుకుని వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. పాఠశాల తరగతులు ముగిసిన తర్వాత విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట సేపు డిజిటల్ ల్యాబ్ లో కూర్చుని అర్థం కాని పాఠాలను వినాలని, జిల్లాలోని హట్టి, ఆసిఫాబాద్ బాలికల ఆశ్రమ పాఠశాలలలో డిజిటల్ ల్యాబ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కె. రమాదేవి, ఏసిఎంఓ ఉద్ధవ్, జీసీడీవో శకుంతల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జంగుబాయి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



**ప్రజానావ, ఆసిఫాబాద్ :** జిల్లాలోని కెరమెరి మండలంలోని కోటపరందోలి-బిడ్వార్ గ్రామంలో జనవరి 13, 2025న జరుగనున్న జంగుబాయి మాతా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని కెరమెరి మండలంలోని హట్టి గ్రామ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తాతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 13న జరుగనున్న జంగుబాయి క్షేత్రంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించే విధంగా దేవస్థాన కమిటీ సభ్యులు, అధికారులు సమన్వయంతో పని చేసి వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. జాతరలో త్రాగునీరు, రహదారి సౌకర్యాలు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు, జాతరలో వైద్య శిబిరం, పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోనే కాకుండా ఇతర రాష్ట్రాల భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పర్యవేక్షించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అధికారులు అప్రమత్తత చర్యలు తీసుకోవాలని తెలిపారు. అధికారులు, దేవస్థాన కమిటీ ప్రతినిధులు సమన్వయంతో కృషి చేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, డిఎస్‌పి కరుణాకర్, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, తహశీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్చువల్ తరగతుల ద్వారా ఉన్నత స్థాయి విద్యా బోధన

### ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా



**ప్రజానావ, జైనూర్ (కెరమెరి) :** వర్చువల్ విధానం ద్వారా నిర్వహించే తరగతులతో విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్య బోధన అందించడం జరుగుతుందని ఉట్నూర్ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అన్నారు. శనివారం జిల్లాలోని కెరమెరి మండలం హట్టి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో స్వశోధన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆడోర్ ద్వారా జరుగుతున్న వర్చువల్ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వర్చువల్ తరగతులను నిర్వహించి అనేక రకాల అంశాలను నేర్పించడం జరుగుతుందని, ఉపాధ్యాయులు వర్చువల్ తరగతుల ద్వారా ఉన్నత స్థాయి విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు వర్చువల్ తరగతులను నిర్వహించడంలో స్వశోధన్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ పూలపల్లి కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ప్రజానావ, కాగజ్‌నగర్ టౌన్ :** కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తహసిల్దార్ కిరణ్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం పనులలో పెండింగ్ ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సాధించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీలించారు. అర్హులైన నిరుపేదలకు లబ్ధి చేకూరే విధంగా అధికారులు వివరాల నమోదులో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. నిర్ణీత గడువులోగా సర్వే ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయితీ కార్యదర్శి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిష, ధ్రుతిని స్ఫూర్తిగా తీసుకోవాలి

### జాతీయ జట్టులో తెలంగాణ క్రికెటర్ల సంఖ్య మరింత పెంచేందుకు కృషి: హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్‌రావు

**ప్రజానావ, హైదరాబాద్ స్పోర్ట్స్:** ఐసీసీ మహిళల అండర్-19 టీ20 వరల్డ్‌కప్‌కు ఎంపికైన తెలంగాణ క్రికెటర్లు జి.త్రిష, కె.ధ్రుతిని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఘనంగా సన్మానించింది. శనివారం ఉప్పల్ స్టేడియంలో ఈ ఇరువురిని హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్‌రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్ రావు మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మక వరల్డ్‌కప్ వంటి మెగా టోర్నమెంట్‌కు ఇద్దరు తెలంగాణ క్రికెటర్లు ఎంపికవడం గర్వంగా ఉందన్నారు. వీరు ఈ స్థాయికి చేరుకోవడానికి వారి తల్లిదండ్రులు, కోచ్‌లు పడిన శ్రమ మాట్లల్లో చెప్పలేనిదని తెలిపారు. వర్ధమాన క్రికెటర్లు వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. జాతీయ జట్టులో, డబ్ల్యూపీఎల్ (మహిళల ప్రీమియర్ లీగ్)లో మరింత మంది తెలంగాణ క్రికెటర్లు ప్రాతినిథ్యం వహించేలా తమ కార్యవర్గం కృషి చేస్తోందని చెప్పారు. వరల్డ్‌కప్ లో ఆడి వచ్చాక ఈ ఇరువురు ప్లేయర్లకు నగదు బహుమతి ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఏ కార్యదర్శి దేవ్‌రాజ్, సహాయ కార్యదర్శి బసవరాజు, కౌన్సిలర్ సునిల్ అగర్వాల్, ఐసీఏ సభ్యురాలు వంకా రోమ తదితరులు పాల్గొన్నారు.



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ కుటుంబ సమేతంగా శనివారం వేములవాడ రాజన్నను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వాదం ఇచ్చారు. ఆలయ పర్యవేక్షకుడు తిరుపతిరావు శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు. వీరి వెంట శ్రీకాంత్ చారి, ఎన్. రాజేందర్, ఆలయ, బ్యాంకు సిబ్బంది ఉన్నారు.

- ప్రజానావ, వేములవాడ






## ఏసీబీకి పట్టుబడిన నాయబ్ తహసీల్దార్

**ప్రజానావ, తిమ్మాపూర్:** అవినీతికి పాల్పడుతున్న అధికారులపై ఏసీబీ కొరడా ఝులిపిస్తున్నా వారిలో మార్పు రావడం లేదు. తాజాగా మానకొండూరు నియోజకవర్గంలోని శంకర పట్నం మండల నాయబ్ తహసీల్దార్ శనివారం లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఏసీబీ అధికారుల కథనం ప్రకారం.. మండలంలోని ఎరడపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు తన వ్యవసాయ భూమికి నాలా కన్వర్షన్ చేయాలని దరఖాస్తు చేసుకున్నాడు. అయితే వ్యవసాయేతర భూమిగా మార్చాలంటే లంచం ఇవ్వాల్సిందేనని నాయబ్ తహసీల్దార్ మల్లేశం డిమాండ్ చేశారు. దీంతో బాధిత రైతు చేసేదేమీలేక ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచన మేరకు రైతు నాయబ్ తహసీల్దార్‌కు రూ.6వేలు రూపాయలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ దాడులు ఏసీబీ రమణ మూర్తి ఆధ్వర్యంలో జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు.

# టీబీ ప్రాణాంతకం కాదు




- జమ్మికుంటలో టీబీ శివిర్ కాంపెయిన్
- వ్యాధిపై అవగాహన కల్పించిన వైద్యులు

**ప్రజానావ, జమ్మికుంట:** జాతీయ క్షయ నిర్మూలనలో భాగంగా శనివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట, మోత్కులగూడెం కాలనీలో టీబీ నిక్షయ్ శివిర్ కాంపెయిన్‌ను నిర్వహించారు. ఇందులో భాగంగా టీబీ వ్యాధి లక్షణాలు, జాగ్రత్తలను డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలకు టీబీ వ్యాధి పట్ల అవగహన అవసరమని, ఈ వ్యాధి ప్రాణాంతకం కాదన్నారు. అలాగని ఆశ్రద్ధ చేయకూడదని సూచించారు. రెండు వారాలకు మించి ఎడతెరపిలేని దగ్గు, దగ్గులో తెమడ పడటం, బరువు తగ్గటం, ఆకలి మందగించడం, రాత్రి పూట చెమటలతో జ్వరం రావటం, అలసట, ఆయాసం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుల సలహా తీసుకొని పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ వ్యాధి ఎక్కువగా పోషకహారం లోపం ఉన్న వారికి వస్తుందని, దీనిని ఆశ్రద్ధ చేయవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ అరుణ, టీబీ సూపర్‌వైజర్ దేవేందర్ రెడ్డి, ల్యాబ్ సూపర్‌వైజర్ చదువు కిరణ్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ తిరుపతి, ఏఎన్ఎం సరళ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఆశా కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




## శబరిమలకు స్వాములు

**ప్రజానావ, గన్నేరువరం:** మండలంలోని గుండ్లపల్లి కి చెందిన గురుస్వామి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 12 మంది అయ్యప్ప స్వాములు ఇరుముడితో శనివారం శబరిమల బయల్దేరి వెళ్లారు. 41 రోజుల దీక్ష అనంతరం మాల విరమణకు గురుస్వామితో పాటు చంద్రారెడ్డి, మహేందర్, సంజీవరెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, మహేశ్, రాజు, శ్రీనివాస్, రవీంద్ర, సుగుణాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఆదిరెడ్డిలు శబరిమలకు ఇరుముడితో తరలి వెళ్లారు.

# మహిళా సాధికారతే అభివృద్ధి



### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**ప్రజానావ, కాగజ్‌నగర్ టౌన్:** మహిళా సాధికారతే నిజమైన అభివృద్ధి అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమా ర్ పేర్కొన్నారు. శనివారం సిర్పూర్ నియోజకవర్గం కాగజ్‌నగర్‌లో బీఆర్ఎస్ మహిళ నాయకులు మహిళా సాధికారత కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. మహిళలు ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందడం సమాజానికి అత్యంత ముఖ్యమైనదన్నారు. మహిళలకు ఆర్థిక స్వతంత్ర్యం చాలా అవసరమన్నారు. ఆర్థికంగా స్వయం కృతంగా ఉండటానికి, మహిళలకు నైపుణ్య అభివృద్ధి, వ్యాపార అవకాశాలు, వృత్తి మార్గాలు అందాలని పేర్కొన్నారు. సామాజికంగా, విద్య, ఆరోగ్య సేవలకు మహిళలు చేరువ కావడం సరైన విద్య కలిగిన మహిళలు, సమాజంలో మార్పు తీసుకురావడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కన్వీనర్ లెండుగురే శ్యామ్‌రావ్, సీపీ రాజ్ కుమార్, కొండా రామ్ ప్రసాద్, మహిళా నాయకులు, అసెంబ్లీ కన్వీనర్ లలితా, టౌన్ కన్వీనర్ వరలక్ష్మి, కొ కన్వీనర్ కమల, సెక్రీటరి లావణ్య, అనితా, దమయంతి, కౌసల్య, మామిడాల పద్మ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కవిత నాయకత్వంలోనే బీసీ కులాలకు న్యాయం

**ప్రజానావ, కరీంనగర్:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలోనే బీసీలకు న్యాయం జరుగుతుందని బీసీ కుల సంఘాల నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని కవిత నివాసంలో జరిగిన సమావేశానికి వచ్చిన బీసీ కులాల సంఘాలను చూసి కాంగ్రెస్ నాయకుల కాళ్ల కింద భూమి కదులుతుందని, అందుకే వారు అనాలోచితంగా కవిత మీద విమర్శకులు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కవితపై చేసిన వ్యాఖ్యలను యావత్తూ బీసీ సమాజం తీవ్రంగా ఖండిస్తుందని, రాష్ట్రంలో దాదాపు 130 బీసీ కులాలు ఉంటే కవిత నివాసంలో జరిగిన సమావేశంలో 70 శాతం బీసీ కులాలు హాజరై కవితక్క నాయకత్వంలో ఉద్యమానికి సంపూర్ణ మద్దతును ప్రకటిచారని పేర్కొన్నారు. బీసీల నుంచి కవితక్కకు వచ్చిన స్పందన చూసిన తర్వాతనే కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చిన రీతిలో మాట్లాడుతున్నారని విమర్శించారు. బీసీ అయితేనే బీసీల గురించి మాట్లాడాలా.. అలా ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీ కులాల సంక్షేమం జరిగిందంటే అది కేవలం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారానే జరిగిందన్నారు.

## ముగిసిన ఎంబీఏ వర్క్‌షాప్



**ప్రజానావ, తిమ్మాపూర్:** తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో వారం రోజుల పాటు ఎంబీఏ డిపార్ట్‌మెంట్‌లో నిర్వహించిన వర్క్ షాప్ ముగింపు సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకున్న అంశాలను విధిగా పాటించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. వెంకటేశ్వర్లు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వారం రోజుల పాటు జరిగిన వర్క్ షాప్ అంశాలను ప్రాక్టికల్ గా అన్వయించుకోవాలన్నారు. అనంతరం ఎంబీఏ డిపార్ట్‌మెంట్ విభాగాధిపతి హరీశ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కంప్యూటర్ రంగంలో కాకుండా మేనేజ్‌మెంట్ లో కూడా వస్తున్న మార్పులు విద్యార్థులు గ్రహించాలని కోరారు. డేటా యాక్సెస్ మేనేజ్‌మెంట్ కోర్సులు చాలా ఉపయోగపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మన్మోహన్ అంత్యక్రియల్లో వద్దిరాజు రవిచంద్ర

**న్యూఢిల్లీ:** పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు రవిచంద్ర, కేఆర్ సురేష్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఉన్నారు. అంతకుముందు కేటీఆర్‌తో కలిసి ఎంపీలు రవిచంద్ర, సురేశ్ రెడ్డి, దామోదర్ రావులు మన్మోహన్ సింగ్ పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



## మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్త

### కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుంటి ఎల్లయ్య



**ప్రజానావ, చిగురుమామిడి:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రపంచ ఖ్యాతి కలిగిన గొప్ప నేతతో పాటు మంచి అర్థిక నిపుణుడని, అలాంటి గొప్ప నాయకుడిని దేశం కోల్పోయిందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు, రామంచ గ్రామానికి చెందిన గుంటి ఎల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు అని అన్నారు. దేశం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సమయంలో గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి అని కొనియాడారు. ఆయన రూపకల్పన చేసిన ఉపాధి హామీ పథకం, రుణమాఫీ, చౌక్ దుకాణం వంటి మహోత్తరమైన పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. ఈ సందర్భంగామన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## జువెనైల్ హోంకు మైనర్

**ప్రజానావ, చందుర్తి:** ఇటీవల డ్రైవింగ్ చేస్తూ ఓ వ్యక్తి మరణానికి కారణమైన బాలుడిని జువెనైల్ హోమ్‌కు తరలించినట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రంగి మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ఈ నెల 18న ఓ మైనర్ ద్విచక్ర వాహనం నడిపుతూ ఎదురుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న కంటే రాములు (72) అనే వ్యక్తిని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రాములు మృతి చెందాడు. కంటే నర్సయ్య అలియాస్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఇప్పటికే మైనర్ తల్లిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించగా, శనివారం బాలుడిని జువెనైల్ హోంకు తరలించినట్లు చెప్పారు. జిల్లాలో మైనర్ డ్రైవింగ్‌పై తరచూ స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుందని, మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై, వాహన యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీఐ హెచ్చరించారు.

## 7 లక్షల విలువైన ఎల్‌వోసీలు మంజూరు

**ప్రజానావ, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని పలువురు అనారోగ్య సమస్యలతో అత్యవసర చికిత్స అవసరం ఉండడంతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తక్షణం స్పందించారు. నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించాల్సిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేయించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనారావుపేట మండలం నిమ్మపల్లి గ్రామానికి చెందిన ఎం. శిరీష అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం 2 .25లక్షలు, గంభీరావుపేట దమ్మన్నపేట గ్రామానికి చెందిన గాదం ప్రిన్సీకి 1.50లక్షలు, జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన చెందిన వీ.రమకు 1.50లక్షలు, ముత్తయ్యకు 1.75 లక్షలు మంజూరు చేయించారు.

# గాయత్రి విద్యానికేతన్ లో అలరించిన రైమ్స్ ఫెస్ట్



**ప్రజానావ, పెద్దపల్లి:** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో శనివారం రైమ్స్ ఫెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ప్రీ ప్రైమరీ విద్య అనేది అత్యంత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్యంగా నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో టీచర్లు బోధించిన అంశాలు సరిగ్గా నేర్చుకుంటే వారు ముందు తరగతుల్లో ఇంకా బాగా రాణించే అవకాశం ఉందన్నారు. రోజూ పుస్తకాలతో కుస్తీ పట్టి, చదివి చదివి అలిసిపోయిన చిన్నారుల మానసిక ఆనందం కోసం పాఠశాల ఆవరణలో రైమ్స్ ఫెస్ట్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ స్థాయిలో రైమ్స్ నేర్పడం వలన పిల్లలలో జ్ఞాపక శక్తి, విషయ గ్రహణ శక్తి, హావభావాలు, వివిధ పదాలు, వాటిని పలికే విధానం, సభ్యత - సంస్కారం, పెద్దలతో ప్రవర్తించే విధానం తదితర అంశాలు సులభంగా నేర్చుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చిన్న చిన్న పదాలతో, ముద్దు ముద్దు మాటలతో చేసిన ఉపన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు పఠించిన భగవద్గీత శ్లోకాలు అందరినీ మంత్రముగ్దులను చేశాయి. రంగురంగుల వేషధారణలో వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు తమ బుడి బుడి అడుగులతో ఇంగ్లీష్ , హిందీ, తెలుగు రైమ్స్ కి అనుగుణంగా చక్కని హావభావాలతో నృత్యం చేయడం చూసి ఆహుతులు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, పోషకులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభం



**ప్రజానావ, ఖైరతాబాద్:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి దానం నాగేందర్ ఆదేశాల మేరకు సేవరేజ్ అండ్ వాటర్ బాక్స్ జీఎం డ్రైనేజీ పనులకు రూ.17 లక్షల నిధులు కేటాయించారు. శనివారం నవ నిర్మానగర్ రోడ్ నెంబర్ 71జీ లో డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షుడు కాటూరి రమేశ్, సైడ్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల రాజు, కాలనీవాసులు ఏ. అశోక్ కుమార్, కిషన్, ఎండీ మక్తల్, ఎండీ అక్బర్, వెంకటేశ్, శివ, కే. శ్రీనివాస్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో భీమా కోరేగావ్ శౌర్య దివస్ ఘనంగా నిర్వహించాలి

**ప్రజానావ, వాంకిడి :** ఆసిఫాబాద్ జిల్లాలోని 15 మండలాలోనీ అన్ని గ్రామాల్లో జనవరి 1న బుధవారం బౌద్ధులు, అంబేద్కర్ వాదులు, దళితులు 206వ భీమా కోరేగావ్ శౌర్య దివస్ ను ఘనంగా నిర్వహించాలని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్, సమాజ్ క్రాంతి అగాడి అధ్యక్షుడు దుర్గం తిరుపతి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 1818 జనవరి 1న మహారాష్ట్రలోని భీమా కోరేగావ్ యుద్ధం పూణెకు ఈశాన్యంగా 16 కి.మీ దూరంలో ఉన్న కోరెగావ్ గ్రామం సమీపంలో ఈ యుద్ధం జరిగిందని గుర్తు చేశారు. దాదాపు 500 మందితో కూడిన మహార్ సైన్యం పిశ్వల రాజుల 28000 సైన్యాన్ని విరోచితంగా పోరాడి అంతం చేసిందని, పిశ్వాల దురహంకారానికి, దౌర్జన్యానికి వ్యతిరేకంగా ఈ యుద్ధం జరిగిందని అన్నారు. అప్పటి పిశ్వ రాజ్యంలో జీవిస్తున్నా దళితులు పీష్వాకు తమ సేవలను అందించినప్పుడు, వారు "అంటరానివారు" అనే లేబుల్‌తో తిరస్కరించబడినందుకు ఇది మహర్ ఆత్మగౌరవం కోసం జరిగిన యుద్ధం అని భావించాలన్నారు. ఈ మహత్తరమైన శౌర్య దినాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని వారు కోరారు.

## చదువుతోపాటు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

**ప్రజానావ, ఆదిలాబాద్:** విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం జైనథ్‌మండలంలోని లక్ష్మీపుర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో పాల్గొని బడిపిల్లల కథలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్నం భోజనం, స్టోరేజీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య పాఠశాలలో ఆరో శనివారం వ్యక్తిత్వ వికాసం అంశంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో ప్రణీత, హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ ఎల్లప్పుడూ
# మా అనుబంధ సంస్థే

### టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు విరాహత్ అలీ


**ప్రజానావ, హైదరాబాద్ :** ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ ఎప్పుడూ తమ అనుబంధ సంస్థేనని, దశాబ్దాలుగా ఆ సంస్థ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లోనే కొనసాగుతోందని, ఇక ముందు కూడా దాని కార్యకలాపాలు ఇక్కడి నుంచే కొనసాగాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ సూచించారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్‌కు కార్యాలయాన్ని కేటాయించాలని అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కొండేటి సారధ్యంలో శనివారం మధ్యాహ్నం టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీని యూనియన్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విరాహత్ అలీ మాట్లాడుతూ ఫిలిం క్రిటిక్స్ అనేది దశాబ్దాల నుంచి తమ యూనియన్‌కు అనుబంధంగా ఉన్న సంస్థ అని, దాని కార్యకలాపాలు ఇక్కడి నుండే జరగాలన్నారు. గత కొంతకాలంగా ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ కార్యకలాపాలు స్థంభించాయని, మళ్ళీ సంస్థకు పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు లక్ష్మణరావు మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాలుగా దేశోధ్ధారక భవన్ కేంద్రంగా మా సంస్థ నడుస్తోందని చెప్పారు. ఇటీవల తమ కార్యకలాపాలు నెమ్మదించడం వాస్తవమేనని, అయితే ఇక నుంచి రెగ్యులర్‌గా ఇక్కడి నుంచి కొనసాగుతాయన్నారు. ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కొండేటి మాట్లాడుతూ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్, ఫిల్మ్ క్రిటిక్స్ సంస్థకు ఉన్న అనుబంధం తల్లీబిడ్డల బంధం లాంటిదని, ఎప్పటికీ కొనసాగాలనే తాము కోరుకుంటున్నామన్నారు. ఫిలిం క్రిటిక్స్ మాజీ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ ఇక్కడే పురుడుపోసుకుందని, సుదీర్ఘకాలంగా ఇదే బిల్డింగ్‌లో కొనసాగుతూ వస్తోందని, ఎప్పుడూ ఎక్కడికీ మారలేదు, మారబోదు కూడా అన్నారు. ఇక ముందు కూడా టియుడబ్ల్యుజే అనుబంధ సంస్థగానే కొనసాగుతుందని అన్నారు. ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ ప్రెస్ క్లబ్ అనేది క్రిటిక్స్‌కు పుట్టిల్లని, దీనితో మా అసోసియేషన్‌కు ఉన్న బంధం పేగుబంధం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, హెచ్.యూ.జే అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్, ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ ట్రెజరర్ హేమసుందర్, మాజీ సెక్రటరీ జనార్ధన్, సీనియర్ ఫిలిం జర్నలిస్ట్‌లు గిరిధర్, మణిగోపాల్, మురళి, ఆర్.కె. చౌదరి, 'సింహాసనం' సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన బండి వాసు



**ప్రజానావ, కాగజ్ నగర్ టౌన్ :** కాగజ్ నగర్ పట్టణంలో ని బాలాజీ నగర్‌కు చెందిన ప్రముఖ నాయకుడు బండి వాసు శనివారం తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, రానున్న రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావ్, కొండా రామ్ ప్రసాద్, మహిళా కన్వీనర్ లలిత, ముస్తాఫ, ఆవుల రాజ్ కుమార్, తన్నీరు పోషం, సల్మాన్, అస్లం బిన్ అబ్దుల్లా, రామటెంకి నవీన్, ఆర్ఎస్పీ ఆర్మీ కిషోర్, లెండుగురే గోపి, నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో లక్ష మంత్రార్చన



**ప్రజానావ, బెల్లంపల్లి:** పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం లక్ష మంత్రార్చన నిర్వహించారు. అయ్యప్ప స్వామి సహస్ర నామాల్లోని ఒక మంత్రమైన 'ఓం వేట శాస్త్రీ నమహా'ను అయ్యప్ప స్వాములు గంటన్నర పాటు ఏక ధాటి గా విరామం లేకుండా ఉచ్చరించారు. ఈ కార్యక్రమంలో పండితులు కుటుంబరావు, అనిల్, కోటేశ్వరరావు, అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు సత్యం, రఘు, అనుదీప్, సాయి, రాజు, రాజేష్, స్థానిక భక్తులు పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మాజీ ఎమ్మెల్యే నివాళి



**ప్రజానావ, బెల్లంపల్లి:** బెల్లంపల్లి పట్టణం 2వ వార్డుకు చెందిన మాల మహానాడు సీనియర్ నాయకులు కుసుమ మధు అనారోగ్యంతో మరణించగా, ఆయన భౌతిక కాయాన్ని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సందర్శించి, నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ బెల్లంపల్లి టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్, నాయకులు రంగ మహేష్, పైడిమల్ల చంద్రశేఖర్, తోటపల్లి శ్రీను,సురేష్ మంజిత్, లక్ష్మణ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజానావ, నేరడిగొండ:** మండలంలోని లింగట్ల గ్రామానికి చెందిన సాబ్లే దేవ్ సింగ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుస్లి గ్రామ మహిళా అదృశ్యం

**ప్రజానావ, నర్సాపూర్(జీ):** కుస్లి గ్రామానికి చెందిన గన్నారం మల్లేశ్వరి(30) గురువారం మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదని తల్లి చాతల అంజనబాయి శనివారం నర్సాపూర్(జీ) పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఆచూకీ తెలుసుకోవడం చుట్టు పక్కల గ్రామాలు, బంధువుల ఇండ్లలో వెతికినా దొరకలేదని ఫిర్యాదులో పేర్కొంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఎస్సై సాయికిరణ్ తెలిపారు.





మాజీ మంత్రి, దివంగత నేత పీ.జనార్దన్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుమారుడు మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ నివాసంలో పీజేఆర్ చిత్రపటానికి జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు రూపేశ్ యాదవ్, జూవేర్ జాలాల్ తదితరులు పాల్గొన్నారు.

- ప్రజానావ, ఖైరతాబాద్





మాజీ సీఎల్పీ నాయకులు, మాజీ మంత్రి దివంగత నేత పీ. జనార్దన్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఖైరతాబాద్ చౌరస్తాలోని పీజేఆర్ విగ్రహం వద్ద టీపీసీసీ అధ్యక్షుడు బీ. మహేశ్ కుమార్ గౌడ్, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ రాజ్యసభ సభ్యులు వీ. హనుమంతరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, కంటెస్టెడ్ ఎమ్మెల్యేలు బండి రమేశ్, జగదీశ్వర్ గౌడ్‌తో పాటు పలువురు ముఖ్య నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, పీజేఆర్ అభిమానులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

- ప్రజానావ, ఖైరతాబాద్

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
ఆదివారం
29 డిసెంబర్ 2024


# శతకొట్టిన

# నితీశ్‌రెడ్డి

## మూడోరోజు ఆట ముగిసే సమయానికి భారత్ స్కోరు 358/9

## తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా జట్టు 474 రన్స్‌కు ఆలౌట్

### మెల్‌బోర్న్ వేదికగా భారత్, ఆసీస్ నాలుగో టెస్టు

**మెల్‌బోర్న్ :** మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టు మూడోరోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు కోల్పోయి 358 పరుగులు చేసింది. టీమిండియా బ్యాటర్లలో నితీశ్ కుమార్ రెడ్డి అజేయ శతకం (105 నాటౌట్)తో జట్టును ఆదుకున్నాడు. బౌలింగ్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ (50)తో కలిసి 127 పరుగుల భాగస్వామ్యం అందించాడు. ఇక ఓవర్‌నైట్ స్కోర్ 164/5 తో మూడోరోజు ఆట ప్రారంభించిన భారత్‌కు రిషభ్ పంత్ (28), రవీంద్ర జడేజాను స్వల్ప వ్యవధిలోనే పెవిలియన్‌కు పంపించి ఆసీస్ పైచేయి సాధించింది. దీంతో టీమిండియా 221 పరుగులకే 7 వికెట్లు పారేసుకుంది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన బౌలింగ్ ఆల్‌రౌండర్ సుందర్‌తో కలిసి నితీశ్ ఇన్నింగ్స్ ను చక్కదిద్దాడు. భారత్‌ను ఫాలో-ఆన్ గండం నుంచి కాపాడడంతో పాటు భారీ స్కోర్ సాధించేలా చేశాడు. ఈ క్రమంలో తొలి టెస్టు సెంచరీ నమోదు చేశాడు. మరికొద్దిసేపట్లో ఆట ముగుస్తుందన గా వర్షం అంతరాయం కలిగించింది. ఎంత కూ వర్షం తగ్గకపోవడంతో అంపైర్లు ఆటను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. మూడోరోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా 358/9 స్కోర్ చేసింది. క్రీజులో నితీశ్ కుమార్ రెడ్డి (105), మహ్మద్ సిరాజ్ (02) ఉన్నారు. ఆసీస్ కంటే భారత్ ఇంకా 116 రన్స్ వెనుకబడి ఉంది. ఆస్ట్రేలియా బౌలర్లలో ప్యాట్ కమ్మిన్స్, బొలాండ్ చెరో 3 వికెట్లు పడగొట్టగా.. స్పిన్నర్ నాథన్ లైయన్ 2 వికెట్లు తీశాడు. కాగా, ఆతిథ్య జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో 474 పరుగులకు ఆలౌట్ అయిన విషయం తెలిసిందే.



### నితీశ్ రెడ్డి సిక్సర్ల రికార్డు..

ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్ రెడ్డి అద్భుతమైన ఆటతీరు కనబరుస్తున్నాడు. క్లిష్ట సమయాల్లో కీలక ఇన్నింగ్స్‌లు ఆడుతూ జట్టుకు ఆపద్బాంధవుడిలా మారుతున్నాడు. మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టులో ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి నితీశ్ (105లిబీ 176 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్) శతకం బాదేశాడు. దీంతో టీమ్‌ఇండియా ఫాలోఆన్ గండం నుంచి గట్టెక్కింది. తొలి ఇన్నింగ్స్‌లో ఒక సిక్సర్ బాది ఈ పర్యటనలో ఎనిమిది సిక్సర్లు పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియాలో ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన తొలి భారత బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు. నితీశ్ కంటే ముందు విదేశీ బ్యాటర్లలో మైకేల్ వాన్ (2022-03), క్రిస్ గేల్ (2009-10) ఈ ఘనత సాధించారు. ఈ సెంచరీతో నితీశ్ మరో రికార్డు కూడా అందుకున్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై 8వ స్థానంలో వచ్చి అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఇంతకుముందు స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే (87) పేరిట ఈ రికార్డు ఉండేది. ఇప్పుడు దానిని అధిగమించాడు.



## ఈ సెంచరీ ఎప్పటికీ గుర్తుండిపోతుంది

### - వాషింగ్టన్ సుందర్

మెల్‌బోర్న్‌లో నితీశ్ సాధించిన సెంచరీ ఎప్పటికీ గుర్తుండిపోతుందని భారత స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ అన్నాడు. నితీశ్‌తోపాటు సుందర్ (50బీ 162 బంతుల్లో) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడిన విషయం తెలిసిందే. తొమ్మిదో స్థానంలో వచ్చిన సుందర్ నితీశ్‌తో కలిసి ఎనిమిదో వికెట్‌కు శతకం (127 పరుగులు) భాగస్వామ్యం నిర్మించాడు. 'నితీశ్ రెడ్డి అద్భుతమైన ఆటగాడు. మానసికంగా చాలా దృఢంగా ఉంటాడు. ఎంసీజీ (మెల్‌బోర్న్ క్రికెట్ స్టేడియం)లో అతను చేసిన ఈ సెంచరీ ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఏ పని అప్పగించినా వంద శాతం దానికి న్యాయం చేస్తాడు. అతను సెంచరీ చేయడం చూస్తుంటే మా అందరికీ చాలా ఆనందంగా ఉంది' అని వాషింగ్టన్ సుందర్ పేర్కొన్నాడు.

## తనయుడి తొలి శతకం..

### నితీశ్ తండ్రి ముత్యాలరెడ్డి సంతోషం



**ప్రజానావ, హైదరాబాద్:** ఆస్ట్రేలియా గడ్డపై సెంచరీ చేయడం తేలికైన విషయం కాదు. అప్పటికే టాప్ నుంచి మిడిలార్డర్ వరకు బ్యాటర్లు పెవిలియన్‌కు చేరారు. ఇలాంటి సమయంలో జట్టును ముందుండి నడిపించి మరీ శతకం పూర్తి చేశాడు తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి. సెంచరీకి ముందు కాస్త టెన్షన్ పెట్టినా మూడంకెల స్కోరు ఖాతాలో పడింది. మైదానంలోనే ఉన్న నితీశ్ తండ్రి ముత్యాలరెడ్డిని అందరూ అభినందించారు. ఈ సందర్భంగా ఆసీస్ మాజీ ఆటగాడు ఆడమ్ గిల్‌క్రిస్ట్ ప్రత్యేకంగా ముత్యాల రెడ్డితో సంభాషించాడు. తన కుమారుడు శతకం చేయడంపై ముత్యాల రెడ్డి సంతోషం వ్యక్తంచేశారు. 'మా కుటుంబానికి ఇదొక ప్రత్యేకమైన రోజు. మా జీవితంలో ఈ రోజును అస్సలు మరిచిపోలేం. నితీశ్ 14 ఏళ్ల నుంచే క్రికెట్ ఆడటం మొదలుపెట్టాడు. అప్పట్నుంచీ అద్భుత ప్రదర్శన ఇస్తూనే ఉన్నాడు. నేను ప్రత్యక్షంగా సెంచరీని చూడటం మాటల్లో చెప్పలేపోతున్నా. నితీశ్ 99 పరుగుల మీద ఉన్నప్పుడు.. చాలా టెన్షన్‌కు గురయ్యా. అప్పటికి ఒక్క వికెట్ మాత్రమే మిగిలిఉంది. సిరాజ్ బాగా ఆడాడు. చివరికి నితీశ్ సెంచరీ సాధించడం ఆనందంగా ఉంది" అని ముత్యాల రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు.

#### నితీశ్‌కు స్టాండింగ్ ఓవేషన్

కఠిన పరిస్థితుల్లో సెంచరీ సాధించి జట్టును ఆదుకొన్న నితీశ్‌కు భారత ప్లేయర్లు చప్పట్లతో ప్రశంసల వర్షం కురిపించారు. స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చి నితీశ్‌ను అభినందించారు. కెప్టెన్ రోహిత్, విరాట్ కోహ్లీతో సహా టీమ్‌ఇండియా ఆటగాళ్లు సంతోషం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా కామెంట్రీ బాక్స్‌లో ఉన్న క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ భారత మేనేజ్‌మెంట్‌ను అభినందించారు. ఆస్ట్రేలియా సిరీస్‌కు నితీశ్‌ను ఎంపిక చేయడం మంచి నిర్ణయమని కొనియాడాడు. ఆసీస్ గడ్డపై ఎనిమిదో స్థానంలో వచ్చి శతకం చేసిన మూడో అతిపిన్న వయస్కుడిగా నితీశ్ ఘనత సాధించాడు. ఇదే స్థానంలో ఆసీస్‌పై టాప్ స్కోరర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే.

#### నితీశ్ కుటుంబంతో అనుష్క శర్మ ఫొటో

ప్రస్తుతం విరాట్ భార్య అనుష్క శర్మ కూడా మెల్‌బోర్న్‌లోనే ఉంది. అక్కడే మ్యాచ్‌ను చూసేందుకు వచ్చిన నితీశ్‌కుమార్ కుటుంబంతో అనుష్క శర్మ ఫొటో దిగింది. ఆ ఫొటోను నితీశ్ తండ్రి ముత్యాల రెడ్డి ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పెట్టారు.

## అత్యంత చెత్త షాట్..

### పంత్‌పై గావస్కర్ అసహనం

**మెల్‌బోర్న్ :** అప్పటికే సగం వికెట్లు కోల్పోయిన జట్టును కాపాడాల్సిన బాధ్యత ఉన్నా సరే.. రిషభ్ పంత్ (28) ఏమాత్రం పట్టించుకోలేదు. తన మార్క్ షాట్లను ఆడేందుకు ప్రయత్నించి పెవిలియన్‌కు చేరాడు. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియా - భారత్ జట్ల మధ్య నాలుగో టెస్టు జరుగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో బోలాండ్ బౌలింగ్‌లో ర్యాంప్ షాట్‌ను కొట్టేందుకు ప్రయత్నించి విఫలమైన రిషభ్ పంత్ ఔటయ్యాడు. దీంతో కామెంట్రీ బాక్స్‌లో ఉన్న భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. అత్యంత చెత్త షాట్ అంటూ అభివర్ణించిన సన్నీ.. పంత్‌ను భారత డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లొద్దని వ్యాఖ్యానించాడు. 'స్టుపిడ్ షాట్.. స్టుపిడ్ షాట్. అతడు భారత డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లొద్దు. ఇతర డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లాలి. భారత ఇన్నింగ్స్‌లో అనవసర షాట్లు,



రన్నింగ్ చోటుచేసుకున్నాయి. క్లిష్ట సమయాల్లో చెత్త షాట్లను ఆడాల్సిన అవసరం ఏమొచ్చింది? ఆసీస్ కూడా ఊరించేలా బంతులు వేయడంతో భారత బ్యాటర్లు వికెట్లు ఇచ్చేశారు. అయితే, టెస్టుల్లో ఓర్పు చాలా కీలకం. ఇదేమీ టీ20 లేదా 50 ఓవర్ల క్రికెట్ కాదు. రిషభ్ పంత్ విషయాన్ని తీసుకొంటే.. ముందు అతడు ఇలాంటి షాట్లను ఆడేందుకు ప్రయత్నించాడు. కానీ, అప్పుడు ఫీల్డర్లు థర్డ్‌మ్యాన్ దిశగా లేరు. ఆ తర్వాత అక్కడ ఫీల్డర్లను మోహరించారు. అలాంటప్పుడు పంత్ ఆచితూచి అలాంటి షాట్లను ఆడాలి. లెగ్‌సైడ్ కొడదామని భావించినా.. ఎడ్జ్ తీసుకొని ఆఫ్‌సైడ్ వెళ్లిపోయింది. ఇందులో కాస్త దురదృష్టం ఉన్నప్పటికీ.. ఇలాంటి షాట్ల ఎంపిక ఇప్పుడు అవసరం లేదు. ఇద్దరు ఫీల్డర్లను డీప్ ప్లేస్‌మెంట్‌లో పెట్టినప్పుడు మరోవిధంగా ఆడి ఉంటే బాగుండేది" అని గావస్కర్ వెల్లడించాడు.

## డబ్ల్యూటీసీ ఫైనల్.. 121 పరుగుల దూరంలో దక్షిణాఫ్రికా

**సెంచూరియన్:** దక్షిణాఫ్రికా, పాకిస్థాన్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు నువ్వా నేనా అన్నట్లు సాగుతోంది. ఈ మ్యాచ్‌లో ఫలితం కోసం భారత్, ఆస్ట్రేలియా, శ్రీలంక ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఎందుకంటే ఇందులో దక్షిణాఫ్రికా గెలిస్తే డబ్ల్యూటీసీ ఫైనల్‌కు దూసుకెళ్తుంది. ఓవర్ నైట్ స్కోరు 88/3తో మూడో రోజు ఆటను కొనసాగించిన పాక్.. మార్కో యాన్సెన్ (6/52) దెబ్బకు 237 పరుగులకే ఆలౌటైంది. ఈ క్రమంలోనే దక్షిణాఫ్రికాకు 148 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. మూడో రోజు ఆట ముగిసే సరికి రెండో ఇన్నింగ్స్‌లో సఫారీలు 3 వికెట్ల నష్టానికి 27 పరుగులు చేశారు. టోనీ డి జోర్జి (2), రికెల్‌టన్ (0, ట్రిస్టన్ స్టబ్స్ (1) ఇలా వచ్చి అలా వెళ్లారు. మహ్మద్ అబ్బాస్ 2, షాజాద్ ఒక వికెట్ పడగొట్టారు. మార్‌క్రమ్ (22లి), టెంబా బావుమా (0) క్రీజులో ఉన్నారు. ఇంకా 121 పరుగులు చేస్తే మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించడంతోపాటు తొలిసారి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌నకు అర్హత సాధిస్తుంది. పాక్ బ్యాటర్లలో సౌద్ షకీల్ (84, 113 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. బాబర్ అజామ్ (50బీ 85 బంతుల్లో) రెండేళ్ల తర్వాత టెస్టుల్లో అర్ధ శతకం బాదాడు. సైమ్ అయూబ్(27), షాన్ మసూద్ (28) పరుగులు చేశారు. రబాడ 2, ప్యాటర్సన్, కోర్బిన్ బాష్ చెరో వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్ 211, దక్షిణాఫ్రికా 301 పరుగులకు ఆలౌటయ్యాయి.



# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

8 ఆదివారం 29 డిసెంబర్ 2024

సినిమా CINEMA







## మహేశ్‌బాబు మూవీలో ప్రియాంక చోప్రా


మహేశ్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రానున్న ఓ చిత్రంలో ప్రియాంక చోప్రా ఛాన్స్ కొట్టేసింది. ఎంబీ29'గా ఇది ప్రచారంలో ఉంది. ప్రస్తుతం సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఇదీ ఒకటి. తాజాగా దీనికి సంబంధించిన కొన్ని అప్‌డేట్‌లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించనున్నట్లు గతంలో వార్తలు జోరుగా ప్రచారం అయ్యాయి. ఇప్పుడు మరో నటి పేరు తెరపైకి వచ్చింది. బాలీవుడ్ టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ఈ సినిమాలో నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆమెతో చర్చలు జరిపినట్లు టాక్ వినిపిస్తుంది. ఇందులో హీరోతోపాటు హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యం ఉంటుందని ప్రియాంక అయితే ఆ పాత్రకు న్యాయం చేయగలదని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఆమెను తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ప్రియాంక కూడా ఈ సినిమాలో నటించేందుకు ఆసక్తిగా ఉన్నారట. ఈ పాత్ర కోసం ఇప్పటికే ఆమె ప్రిపరేషన్ కూడా మొదలుపెట్టారట. ఇక ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఏప్రిల్ నుంచి ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# సిఎం మీటింగ్‌తో అపోహలు తొలగిపోయాయి

## సమాజానికి ఉపయోగపడే వీడియోలు చేయడంలో తప్పులేదు : తమ్మారెడ్డి



ఇండస్ట్రీకి, ప్రభుత్వానికి మధ్య గ్యాప్ వచ్చిందనే అపోహ సిఎంతో జరిగిన మీటింగ్‌తో తొలగిపోయిందని నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. అది బెస్ట్ మీటింగ్ అని అక్కడికి వెళ్లినవాళ్లు నాతో చెప్పారు. ఫిల్మ్ ఛాంబర్ తరపున మేము గతంలో ప్రభుత్వాన్ని కలిశాం. గద్దర్ అవార్డుల విషయంలో కొన్ని సలహాలిచ్చాం. గతంలో మేము కూడా కొన్ని సినిమాలకు బెనిఫిట్ షోలు వేశాం. కానీ, ఉచితంగా ప్రదర్శించాం. ప్రస్తుతం ఆ పరిస్థితి మారిపోయింది. దీని గురించి ప్రేక్షకులు, నిర్మాతలు ఆలోచించాలి. తాజాగా విడుదలైన 'పుష్ప2' అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. అంటే మనం ఇప్పటికే ఇంటర్నేషనల్ స్థాయికి చేరాం. అన్ని భాషల్లో సినిమాలు తీస్తున్నాం. ప్రేక్షకులను అలరిస్తున్నాం అన్నారు. చిత్ర పరిశ్రమలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఫిల్మ్ ఛాంబర్ మాజీ అధ్యక్షుడు, నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ మీడియాతో మాట్లాడారు. తాజాగా సినీ ప్రముఖులు సీఎంను కలవడం గురించి మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టే అవగాహన కార్యక్రమాలపై నటీనటులం దరూ వీడియోలు చేయాలని కోరారు. అందరినీ సమన్వయ పరచడానికే ఫిల్మ్ ఛాంబర్ ఉంది. తాజాగా సినీ ప్రముఖులంతా ప్రభుత్వాన్ని కలిశారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్ తరపున వెళ్లారు. తాజాగా జరిగిన మీటింగ్‌లో వాళ్లు సినిమాల గురించి మాట్లాడలేదు. ఇండస్ట్రీ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి మరింత సహకారం కోరడానికి వెళ్లారు. ప్రభుత్వం చేపట్టే అవగాహన కార్యక్రమాలకు మన హీరోలందరూ సపోర్ట్ చేస్తూనే ఉన్నారు. అది మన డ్యూటీ. మనం సినిమాతో డబ్బులు సొంతం చేసుకుంటున్నప్పుడు సమాజానికి ఎంతోకొంత ఉపయోగపడే వీడియో చేయడం తప్పులేదు. సినిమాల రిలీజ్ సమయంలోనే కాదు ఎప్పుడూ సమాజానికి ఉపయోగపడే పనులు చేస్తూనే ఉండాలని నా అభిప్రాయం. లంచం తీసుకొని టికెట్ ధరలు పెంచారని వచ్చిన వార్తల గురించి ఇండస్ట్రీ ప్రముఖులతో సీఎం మాట్లాడినట్లు సమాచారం. ఇండస్ట్రీ వాళ్లకు గవర్నమెంట్ దగ్గరకు తరచూ వెళ్లాల్సిన అవసరం లేదు. ఏదైనా సమస్యలు ఉన్నప్పుడే కలుస్తాం. 'గతంలో చెన్నై నుంచి ఇండస్ట్రీ హైదరాబాద్ రావడానికి 40 ఏళ్లు పట్టింది. ఇక్కడి నుంచి మరోచోటకు వెళ్లాలన్నా అంత సమయమే పడుతుంది. చిరంజీవి కుటుంబం నుంచి మీటింగ్‌కు ఎవరూ ఎందుకు వెళ్లలేదో నాకు తెలియదు. బహుశా వారికి ఏమైనా ముఖ్యమైన పనులు ఉన్నాయేమో. ఇండస్ట్రీలో ఉన్న వారందరూ నాకు పిల్లలతో సమానం. అల్లు అర్జున్‌కు నేషనల్ అవార్డు వచ్చినప్పుడు సంతోషించాను. అలానే సంధ్య థియేటర్ ఘటనపై కూడా తాజాగా నా అభిప్రాయాన్ని చెప్పాను. నా ఉద్దేశం ఎవరినీ బాధపెట్టడం కాదు. నా పిల్లలతో సమానం కాబట్టి వాళ్ల గురించి మాట్లాడతాను. కొందరి మాట వింటే భవిష్యత్తు బాగుంటుంది. మరి కొందరికి దూరంగా ఉండండి అని చెప్పడానికి ప్రయత్నం చేస్తుంటాను' అని తమ్మారెడ్డి భరద్వాజ చెప్పారు.




## అల్లు అర్జున్ అరెస్ట్‌పై ప్రశ్న

### పవన్ కళ్యాణ్ రియాక్షన్

హీరో అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఎదురైన ప్రశ్నకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రియాక్షన్ వైరల్ గా మారింది. కడప రిమ్స్ లో వైసీపీ శ్రేణుల దాడిలో గాయపడి కడప రిమ్స్ లో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబును పరామర్శించిన అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధి అల్లు అర్జున్ అరెస్ట్‌పై మీ స్పందన ఏమిటని ప్రశ్నించారు. ఇది సంబంధం లేని ప్రశ్న అని సమాధానాన్ని దాటవేశారు. మీ ఫ్యామిలీ మెంబర్ కదా అని మళ్ళీ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా ఇక్కడ మనుషులు చచ్చిపోతుంటే మీరు సినిమాల గురించి మాట్లాటం ఏమిటని ఎదురు ప్రశ్నించారు. ఇంతకన్నా పెద్ద సమస్యల గురించి ప్రస్తావించాలని..మీరు ఈ చర్చను సినిమావైపు మళ్లించకుండా వైసీపీ అరాచకం, దాడులపై పెట్టండని, పెద్ద మనసుతో ఆలోచించాలని పవన్ కళ్యాణ్ మీడియాను కోరారు.

## పుష్ప-2 నుంచి షెకావత్ పాట విడుదల

అల్లు అర్జున్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'పుష్ప 2 ది రూల్' సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయిక నటించింది. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వరల్డ్ వైడ్‌గా రూ.1700 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది ఈ చిత్రం. అయితే ఈ మూవీ నుంచి ఫుల్ వీడియో సాంగ్‌లను ఒక్కొక్కటిగా వదులుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'పుష్ప రాజ్' సాంగ్‌తో పాటు 'దెబ్బలు పడతాయ్ రో.. దెబదెబ్బలు పడతాయ్ రో.. కిస్ కిస్ కిస్సిక్' సాంగ్‌లను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా మూవీలో ఇంటర్వెల్ ముందు వచ్చే దమ్ముంటే పట్టుకోరా షెకావత్ పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్ అనే సాంగ్‌ను విడుదల చేసింది. థియేటర్‌లో ఉర్రుతలు ఊగించిన ఈ సాంగ్ విడుదలయ్యింది.






## బేబీ బంప్ ఫోటోలతో సామ్ హల్‌చల్

టాలీవుడ్ స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతోపాటు నటనతో కోట్లాది మంది అభిమానుల్ని సొంతం చేసుకుంది. ఏమాయ చేశావే చిత్రంతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైన ఈ సుందరి.. అతి కొద్ది రోజుల్లోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. అనంతరం మంచి ఫామ్‌లో ఉండగానే టాలీవుడ్ నటుడు నాగచైతన్యను ప్రేమపెళ్లి చేసుకుంది. ప్రస్తుతం అతడితో విడాకులు తీసుకుని సింగిల్‌గా ఉంటోంది. ఈ క్రమంలో సమంతకు సంబంధించిన కొన్ని ఫొటోలు ప్రస్తుతం నెట్టింట షేక్ చేస్తున్నాయి. ఆ ఫొటోల్లో సామ్ బేబీ బంప్ తో కనిపించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అయితే, అవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించినవిగా తెలిసింది. ఏఐ సాయంతో సమంత బేబీ బంప్ ఫొటోలను క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇవి కాస్తా వైరల్ కావడంతో నెటిజన్లు, అభిమానులు షాక్ అవుతున్నారు. నాగచైతన్యతో విడాకుల అనంతరం మాతృత్వాన్ని అనుభవించాలని ఉందంటూ సామ్ అప్పట్లో చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు బేబీ బంప్ ఫొటోలు చూసిన వారంతా ఈ విషయాన్నే గుర్తు చేసుకుంటున్నారు.

## మార్కో తెలుగు ట్రైలర్ విడుదల

ఉన్ని ముకుందన్ కథానాయకుడిగా హనీఫ్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'మార్కో' ఇటీవల మలయాళంలో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. రూ.30కోట్లతో నిర్మించిన ఈ చిత్రం విడుదలైన వారంలో రోజుల్లోనే రూ.80కోట్లకు పైగా వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు లెక్కగట్టాయి. ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న ఈ చిత్రం విడుదల కానుంది. తాజాగా




చిత్ర ట్రైలర్ విడుదలైంది. యాక్షన్ సన్నివేశాలను పెద్ద పీట వేసినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.

## 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్'

### మేకింగ్ టీమ్‌ను అభినందించిన రాజమౌళి

'ఆర్ఆర్ఆర్' బిహైండ్ అండ్ బియాండ్' కోసం వర్క్ చేసిన టీమ్‌ను ఉద్దేశించి అభినందిస్తూ.. దర్శకుడు రాజమౌళి తాజాగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. టీమ్ పనితనాన్ని ఆయన మెచ్చుకున్నారు. అందరూ అద్భుతంగా పని చేశారని అన్నారు. 'దాదాపు 13 ఏళ్ల క్రితం ప్రదీప్‌ను కలిశా. ఒక అభి మానిగా అతడు నాకు అప్పుడు తెలుసు. ఈరోజు ప్రదీప్‌తోపాటు వాల్స్ అండ్ ట్రెండ్స్‌లోని అతడి టీమ్ 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' కోసం ఎంతో వర్క్ చేశారు. మరో ఫ్యాన్ గర్ల్ శిరీష, వంశీ మంచి టాలెంట్ ఉన్న ఎడిటర్లు. 20టీబీ డేటాలో సరైన ఫుటేజ్‌ను కనుగొనడం అంత సులభమైన విషయం కాదు. సినిమా కంటే డాక్యుమెంటరీ చాలా ఎమోషనల్‌గా ఉందని వస్తోన్న ప్రశంసలే వారి ప్రతిభకు నిదర్శనం. టీమ్ విషయంలో చాలా గర్వంగా ఉన్నా. వీళ్లందరూ మరెన్నో ఉన్నత శిఖరాలను అందుకోవాలని కోరుకుంటున్నా' అని రాజమౌళి పేర్కొన్నారు. భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచ దేశాలకు వ్యాప్తి చేసిన చిత్రం 'ఆర్ఆర్ఆర్' . రామ్‌చరణ్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో దర్శక ధీరుడు రాజమౌళి తెరకెక్కించిన ఈ చిత్రం



2022లో విడుదలై ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు రాబట్టిన విషయం తెలిసిందే. ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ (నాటు నాటు పాటకు) అవార్డు కూడా సొంతం చేసుకుంది. ఈ సినిమా చిత్రీకరణ విశేషాలను తెలియజేస్తూ ఇటీవల చిత్రబృందం 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' అనే డాక్యుమెంటరీ సిద్ధం చేసింది. తాజాగా ఇది నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైంది. సినిమాలోని కీలక సన్నివేశాల చిత్రీకరణ, షూటింగ్‌లో చోటుచేసుకున్న సరదా మూమెంట్స్, నటీనటులు, దర్శక నిర్మాతల అనుభవాలతో ఈ డాక్యుమెంటరీ రూపుదిద్దుకుంది. దీనిని చూసిన ప్రతిఒక్కరూ టీమ్‌ను ఎంతగానో మెచ్చుకుంటున్నారు. సినిమాతో పోలిస్తే డాక్యుమెంటరీ ఎంతగానో మనసుని హత్తుకుందని పలువురు పేర్కొంటున్నారు. అంతేకాకుండా, డాక్యుమెంటరీ విభాగంలో ఇది కనుక ఆస్కార్‌కు వెళితే తప్పకుండా అవార్డు వస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


Printed, Published and Owned by **Adula Thirupathi,** Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO : **TELTEL/2023/87657**